ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
www.andhrajyothy.com
కామారెడ్డి
బుధవారం 23 ఆగస్టు 2017



20

సేంద్రియ పద్ధతుల సాగుతోనే ఆరోగ్యం



20

కామారెడ్డి బాలికల వసతి గృహంలో కూరగాయల మొక్కలు నాటుతున్న మంత్రి పోచారం

- విద్యార్థి దశ నుంచే పౌష్టికాహారం అందించాలి
- విద్యార్థినులకు ప్రాథమిక ఆరోగ్య సూత్రాలపై అవగాహన కల్పించాలి
- వసతి గృహాల్లో సేంద్రియ ఎరువులతో కూరగాయల సాగు : మంత్రి పోచారం

ఆయకట్టుకు మహర్దశ

8



ఆంధ్రజ్యోతి ప్రత్యేకం

సదాశివనగర్ మండలం భూంపల్లి రిజర్వాయర్ నుంచి తీసిన కాలువ

- ప్రాణహిత - చేవెళ్లను కాళేశ్వరం ప్రాజెక్టుకు రీడిజైన్
- కాళేశ్వరం ప్రాజెక్టులోకి 22వ ప్యాకేజీ
- ప్యాకేజీలోకి అదనంగా 84వేల ఎకరాలను చేర్చుతూ రూపకల్పన
- జిల్లాలో 2.40 లక్షల ఎకరాలకు చేరిన కాళేశ్వరం ప్రాజెక్టు ఆయకట్టు
- ఆరు రిజర్వాయర్ల ఏర్పాటుకు ప్రణాళికలు రూపొందించిన అధికారులు
- ఇప్పటికే ప్రభుత్వానికి పంపిన నివేదికలు
- నేడు కాళేశ్వరం ప్రాజెక్టు 22వ ప్యాకేజీపై ప్రజాభిప్రాయం

జిల్లాలో కాళేశ్వరం ప్రాజెక్టు ఆయకట్టును పెంచుతూ అధికారులు ప్రణాళికలు రూపొందించారు. ప్రాణహిత-చేవెళ్ల ఎత్తిపోతల పథకంలోని 22వ ప్యాకేజీకి సంబంధిత శాఖ అధికారులు కొత్త రూపును తీసుకువచ్చారు. ఈ ప్యాకేజీ ద్వారా గతంలో 1.56 లక్షల ఎకరాలకు సాగు నీరు అందించాలని నిర్ణయించారు. టీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కాళేశ్వరం ప్రాజెక్టుగా రీడిజైన్ చేసి అదనంగా 84వేల ఎకరాలను చేర్చుతూ జిల్లాలోని 22వ ప్యాకేజీని అధికారులు రూపొందించారు. దీంతో జిల్లాలో 2.40లక్షల ఎకరాలకు కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా సాగు నీరు అందేలా ప్రణాళికలు సిద్ధం చేశారు. ఈ ప్రాజెక్టులో భాగంగా జిల్లాలో ఆరు రిజర్వాయర్లను నిర్మించాలని ప్రతిపాదనలను ప్రభుత్వం ముందు ఉంచారు. ఈ కాళేశ్వరం ప్రాజెక్టు జిల్లాలో చేర్చేందుకు పర్యావరణ అనుమతుల్లో భాగంగా బుధవారం ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టనున్నారు.

ఉపాధి హామీ పనులను

పకడ్బందీగా చేయించండి

ఉపాధి పనుల్లో అధికారులు అలసత్వం వహిస్తున్నారని మంగళవారం నిర్వహించిన జిల్లా పరిషత్ స్థాయీ సంఘ సమావేశంలో జడ్పీ చైర్మన్ దఫేదార్ రాజు అధికారుల తీరుపై అసహనం వ్యక్తం చేశారు. ఉపాధి పనులకు వెళ్లిన అధికారులు ఇలా వెళ్లి.. అలా వెళ్లి వస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పంట పొలాల్లో కాల్వల వద్ద ఉపాధి పనులను చేయిస్తే ఆశించిన మేర ఫలితాలు ఉంటాయన్నారు.



8

స్థాయీ సంఘ సమావేశంలో మాట్లాడుతున్న జడ్పీ చైర్మన్ దఫేదర్‌రాజు

బాన్సువాడ..

ఇక నగర పంచాయతీ!

ఉమ్మడి జిల్లాలోనే బాన్సువాడ గ్రామ పంచాయతీ మేజర్ పంచాయతీగా పేరు ప్రఖ్యాతులు ఉన్నాయి. 1958లో బాన్సువాడ గ్రామ పంచాయతీ నగర పంచాయతీగా ఉండేది. గతంలో కొంత మంది పాలకుల నిర్లక్ష్యం కారణంగా నగర పంచాయతీ కాస్త బాన్సువాడ గ్రామ పంచాయతీగా మారింది. రోజురోజుకూ పెరుగుతున్న జనాభా దృష్ట్యా అఖిలపక్ష పార్టీ నాయకులు నగర పంచాయతీ ఏర్పాటుకు ఏకగ్రీవ తీర్మానం చేసి మంత్రి పోచారం శ్రీనివాస్ దృష్టికి తీసుకెళ్లారు.



20

- బాన్సువాడ పట్టణ అభివృద్ధికి గ్రహణం వీడినట్లే..
- గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యుల తీర్మానం
- పట్టణ ప్రజల అభిప్రాయం మేరకే తీర్మానాలు
- ఉన్నతాధికారులకు పంపిన ప్రతిపాదనలు
- నగర పంచాయతీగా ఏర్పాటైతే 25కోట్ల నిధులు రాక
- మూడు నెలల్లో నగర పంచాయతీగా ఏర్పాటు
- హర్షం వ్యక్తం చేస్తున్న పట్టణ ప్రజలు

ఇంటర్వ్యూ Interview

బోర్డు ద్వారానే విద్యార్థులకు పరీక్షలు

సీ.హెచ్ శేఖర్‌బాబు, నవోదయ ప్రిన్సిపాల్



"నవోదయ విద్యాలయంలో 10వ తరగతి బాలబాలికలకు ఇక మీదట బోర్డు ద్వారానే వార్షిక పరీక్ష నిర్వహించనున్నాం. ఉమ్మడి జిల్లాలైన నిజామాబాద్, కామారెడ్డి జిల్లాలో గ్రామీణ ప్రాంతాల్లో ప్రతిభావంతులైన బాలబాలికలు ఉన్నత విద్యను అభ్యసించడానికి కేంద్రప్రభుత్వం నవోదయ పాఠశాలను ఏర్పాటు చేసింది. ప్రతీ సంవత్సరం 6వ తరగతిలో 80 మంది విద్యార్థులను చేర్చుకోవడం జరుగుతుంది. ఒక్కో విద్యార్థికి నెలకు రూ.2వేల చొప్పున ప్రభుత్వం వెచ్చిస్తోంది...' అని నిజాంసాగర్ నవోదయ పాఠశాల ప్రిన్సిపాల్ శేఖర్‌బాబు చెప్పారు. 'ఆంధ్రజ్యోతి' ప్రత్యేక ఇంటర్వ్యూలో పలు విషయాలను ఆయన వివరించారిలా..

ఆంధ్రజ్యోతి : నవోదయ విద్యాలయ ముఖ్య ఉద్దేశం ఏమిటి ?

ప్రిన్సిపాల్ : కేంద్ర మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో జవహర్ నవోదయ విద్యాలయాలను నెలకొల్పడం జరిగింది. ఈ విద్యాలయాలలో గ్రామీణ ప్రాంతాలలో ప్రతిభావంతులైన బాలబాలికలకు ప్రవేశం కల్పించడం జరుగుతుంది. ప్రతీ సంవత్సరం 6వ తరగతిలో ప్రవేశం కోసం ప్రవేశపరీక్ష నిర్వహిస్తాం.

ఆంధ్రజ్యోతి : నవోదయ విద్యాలయంలో ఎంత మంది బాలబాలికలు విద్యాభ్యాసం చేస్తున్నారు? ఈ యేడాది 2017-18 విద్యాసంవత్సరానికి గాను 6వ తరగతిలో ఎంతమందికి ప్రవేశం కల్పించారు?

ప్రిన్సిపాల్ : నవోదయ విద్యాలయంలో ప్రస్తుతం 464మంది బాలబాలికలు ఉన్నారు. ఈ యేడాది 6వ తరగతిలో 80మంది బాలబాలికలకు ప్రవేశం కల్పించి, అడ్మిషన్ల ప్రక్రియ పూర్తి చేశాం.

ఆంధ్రజ్యోతి : జవహర్ నవోదయ విద్యాలయంలో బాలబాలికలకు మెరుగైన వసతులు కల్పించేందుకు ఎలాంటి చర్యలు చేపడుతున్నారు?

ప్రిన్సిపాల్ : నవోదయ విద్యాలయంలో బాలబాలికలకు ప్రత్యేకంగా డార్మెట్ లను నిర్మాణం చేపడుతున్నాం. ఒక్కో దాంట్లో 72 మంది బాలికలు , 72 బాలురులకు వసతి కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నాం.

ఆంధ్రజ్యోతి : జవహర్ నవోదయ విద్యాలయంలో 2017-18 విద్యాసంవత్సరానికి గాను 10 వ తరగతి, ఇంటర్మీడియట్‌లో ఎంత మంది విద్యార్థులు విద్యాభ్యాసం చేస్తున్నారు? వీరికి ప్రత్యేక తరగతులు ఏమైనా నిర్వహిస్తున్నారా?

ప్రిన్సిపాల్ : జవహర్ నవోదయ విద్యాలయంలో 2017-18 సంవత్సరానికి గాను 10వ తరగతిలో 80మంది బాలబాలికలు, 12వ తరగతిలో 35 మంది విద్యాభ్యాసం చేస్తున్నారు. వీరికి ఉదయం సాయంత్రం ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నాం.

ఆంధ్రజ్యోతి : విద్యాలయంలో ప్రాంతీయస్థాయి క్రీడలు ఎప్పటి నుండి నిర్వహిస్తారు? ఎన్ని క్లస్టర్ల బాలబాలికలు పాల్గొంటారు?

ప్రిన్సిపాల్ : నవోదయ విద్యాలయంలో ప్రాంతీయస్థాయి క్రీడలు ఈ నెల 26వ తేది నుండి 28వ తేది వరకు నిర్వహిస్తాం. ఈ క్రీడల్లో 8క్లస్టర్‌లకు చెందిన 288బాలికలు, 288మంది బాలురులు పాల్గొంటారు. ఈ క్రీడల్లో భాగంగా ఖోఖో క్రీడను నిర్వహించనున్నాం. ఈ క్రీడల నిర్వహణ కోసం ఇప్పటికే అన్ని సన్నాహాలు పూర్తి చేశాం.

ఆంధ్రజ్యోతి : విద్యాలయంలో ఉపాధ్యాయుల కొరత ఉందా? ఉన్నట్లయితే నియమకాలు చేపట్టేందుకు చర్యలు తీసుకుంటున్నారా?

ప్రిన్సిపాల్ : జవహర్ నవోదయ విద్యాలయంలో ఉపాధ్యాయుల కొరత లేదు. జాగ్రఫీ బోధించేందుకు కొత్తగా పోస్టును ప్రభుత్వం మంజూరు చేసింది. ఈ పోస్టును భర్తీచేసేందుకు ఉన్నతస్థాయి అధికారులు చర్యలు చేపడుతున్నారు.

ఆంధ్రజ్యోతి : నవోదయ విద్యాలయంలో విద్యాభ్యాసం చేసే విద్యార్థులకు ప్రతీ నెల ప్రభుత్వం ఎంత ఖర్చు చేస్తుంది.?

ప్రిన్సిపాల్ : నవోదయ విద్యాలయంలో విద్యాభ్యాసం చేసే బాలబాలికలకు ప్రభుత్వమే ప్రతీ సంవత్సరం దుస్తులు, పాఠ్యపుస్తకాలను ఉచితంగా అందిస్తుంది. అదే విధంగా మెనూ ప్రకారం భోజనం అందిస్తుంది. ఇందుకు ఒక్కో విద్యార్థికి ప్రతీ నెల రూ.2వేలు చొప్పున వెచ్చిస్తుంది.

- నిజాంసాగర్

హరితహారం.. నిస్సారం !

- జిల్లా కేంద్రంలో లక్ష్యం మరిచిన బల్దియా
- లక్ష్యంలో 50శాతం కూడా నాటని వైనం
- నాటిన మొక్కలను సంరక్షించడంలో విఫలం



పట్టణంలో మొక్క నాటుతున్న దృశ్యం (ఫైల్)

కామారెడ్డిటౌన్: గొంగలీ నాది కాదు.. చెప్పులూ నావి కావు.. అన్న చందంగా వ్యవహరిస్తుంది కామారెడ్డి బల్దియా. ఇటీవల ప్రభుత్వం ప్రతిష్టాత్మంగా చేపట్టిన హరితహారం కార్యాక్రమంపై బల్దియా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోంది. లక్ష్యంలో కనీసం 50 శాతం మొక్కలైనా నాటలేదంటే పరిస్థితిని అర్థం చేసుకోవచ్చు. 33 వార్డులలో హరితహారం కార్యక్రమంలో భాగంగా వార్డులకు కేటాయించిన జిల్లా అధికారులు, మున్సిపల్ అధికారులు, అలాగే పాలకులు సైతం ఫొటోలకు ఫోజులు ఇచ్చి తూతూ మంత్రంగా మొక్కలు నాటి చెతులు దులుపుకున్నారు. తమ వార్డులకు ఇచ్చిన లక్ష్యం మేరకు ఇచ్చిన మొక్కలను నాటలేకపోయారు. నిర్లక్ష్య దోరణి ప్రదర్శించారు. జిల్లా కేంద్రంలో అన్ని వార్డులో 107540 మొక్కలను నాటాలనే లక్ష్యం ఇస్తే వీటిలో కనీసం 50 శాతం మొక్కలను కూడా నాటలేకపోయారు. అంతేకాకుండా నాటిన మొక్కలను సైతం సంరక్షించడంలో విఫలమయ్యారు.

లక్ష్యానికి తూట్లు..

కామారెడ్డి బల్దియాలో లక్షకు పైగా జనాభా, 33 వార్డులు, 20వేల గృహాలు, 156 మున్సిపల్ ఓపెన్ స్థలాలు ఉన్నాయి. హరిత హారం కార్యాక్రమంలో 33వార్డులతో పాటు ఓపెన్ స్థలాలు, పాఠశాలలు, రోడ్లుకు ఇరువైపులా 107540 మొక్కలను నాటాలని లక్ష్యాన్ని ఇచ్చారు. కానీ ఇప్పటి వరకు పట్టణంలో కేవలం 52వెల మొక్కలను మాత్రమే నాటారు. 33 వార్డులలో ఎక్కడా పూర్తిగా లక్ష్యాన్ని చేరుకోలేకపోయారు. 1 వార్డులో 3352, 2వార్డులో 1930, 3లో 1640, 4లో 2576, 5లో 5456, 6లో 5100, 7లో 5830, 8లో 4500, 9లో 4080, 10లో 2596, 11లో 1984, 12లో 1760, 13లో 1790, 14లో 1672, 15లో 1892, 17లో 3030, 18లో 4164, 19లో 3384, 20లో 3836, 21లో 1524, 22లో 1580, 23లో 1710, 24లో 10170, 25లో 4720, 26లో 3520, 27లో 3180, 28లో 3118, 29లో 1640, 30లో 1724, 31లో 1944, 32లో 5710, 33వ వార్డులో 4712 ఇలా మొక్కలను నాటాలని లక్ష్యాన్ని నిర్దేశించారు. కానీ ఏ ఒక్క వార్డులోనూ లక్ష్యాన్ని పూర్తి చేయలేకపోయారు. కొన్ని వార్డులలో 500లోపు మొక్కలనే నాటారు.

నాటిన మొక్కల సంరక్షణలో విఫలం..

జిల్లా కేంద్రంలో హరితహారంలో భాగాంగా కేవలం 50వేల మొక్కల వరకు నాటారు. ఈ మొక్కలను సైతం సంరక్షించడంలో విఫలమ య్యారు. రోడ్లుకు ఇరువైపులా నాటిన మొక్కలు ఎండిపోయి, వాడిపోయి దర్శనమిస్తున్నాయి. కొన్ని వార్డులలో పాలకులు స్పాన్సర్‌లతో ట్రీ గార్డులను ఏర్పాటు చేశారు. చాలా వార్డులలో రక్షణ లేక అధ్వానంగా మొక్కలు దర్శినమిస్తున్నాయి. వాటికి నీరు పోసే వారు కరువయ్యారు. 4 వార్డులో డీఆర్‌సీసీ, 7వ వార్డులో వైకుంఠదాంలో స్మృతివనం, ఆర్‌బీనగర్‌లో, పెద్ద చెరువు వద్ద వైకుంఠధామంలో స్మృతివనం ఇలా మొక్కలను నాటాలని ప్రణాళిక చేశారు. కానీ ఇక్కడ కూడా పూర్తి స్థాయిలో మొక్కలను నాటలేదు. 33 వార్డులకు జిల్లా స్థాయి అధికారులను హరితహారం పథకం పర్యవేక్షణ కోసం నియమించారు. వీరు సైతం కేవలం ఫొటోలకు ఫోజులు ఇచ్చి తర్వాత వార్డుల పర్యవేక్షణను మరిచారు. దీంతో బల్దియాలో హరితహారం లక్ష్యం నీరుగారిపోయింది.

పేరుగొప్ప.. ఊరు దిబ్బ !

- శిథిలావస్థలో సాగర్ బస్‌స్టేషన్
- పట్టించుకోని ప్రజాప్రతినిధులు, అధికారులు

నిజాంసాగర్ బస్టాండ్



జరదేఖో

నిజాంసాగర్ : ఉమ్మడి జిల్లాలోనే ప్రాముఖ్యత సంతరించుకున్న నిజాంసాగర్ బస్‌స్టేషన్ శిథిలావస్థకు చేరుకున్నా ప్రజాప్రతినిధులు, అధికారులు చూసీచూడనట్లుగా వ్యవహరిస్తున్నారు. 1989లో రూ.18 లక్షల వ్యయంతో సర్వే నంబర్ 591 లో 4ఫ్లాట్ ఫారాలతో బస్‌స్టేషన్ నిర్మించారు. ప్రస్తుతం బస్టాడ్ భవనం శిథిలావస్థకు చేరింది. పైకప్పు పెచ్చులు ఊడి పడుతున్నాయి. దీంతో ఈ బస్‌స్టేషన్ నుంచి వివిధ ప్రాంతాలకు వెళ్లే ప్రయాణీకులు బస్టాండ్‌లో కూర్చోవాలంటేనే భయపడుతున్నారు. ఈ బస్‌స్టేషన్ మీదుగా సురుమా 6వేల మంది ప్రయాణీకులు కర్నాటక, మహారాష్ట్రతో పాటు ఇతర ప్రాంతాలకు వెళ్తుంటారు. 10 డిపోలకు చెందిన బస్సులు ఈ స్టేషన్ మీదుగా రాకపోకలు సాగిస్తుంటాయి. కాగా బస్టాండ్ పరిస్థితి అధ్వానంగా ఉండటంతో ప్రయాణీకులకు తిప్పలు తప్పడం లేదు. ప్రయాణీకులు కూర్చోవడానికి కనీస వసతులు కూడా లేకపోవడంతో నాపరాళ్ల పైనే కూర్చుండాల్సిన పరిస్థితి నెలకొంది. తాగునీటి వసతి లేకపోవడంతో చుట్టుపక్కల హోటళ్లను ఆశ్రయించక తప్పని పరిస్థితి. ప్రయాణీకుల అవసరాల కోసం బస్‌స్టేషన్ ఆవరణలో మరుగుదొడ్లు, మూత్రశాలలు నిర్మించినా అవి కూడా శిథిలావస్థకు చేరాయి. పైగా నీటి సౌకర్యం లేకపోవడంతో నిరుపయోగంగా మారాయి. నిత్యం వందల సంఖ్యలో ప్రయాణికులు ఈ బస్టాండ్ మీదుగా రాకపోకలు సాగిస్తున్నా.. అధికారులు మాత్రం వారికి సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు చేపట్టడం లేదు. నేతలు సైతం తమకేమీ పట్టనట్టుగా వ్యవహరిస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి బస్టాండ్‌లో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. ప్రయాణీకులకు పాట్లు తప్పించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.



శిథిలావస్థకు చేరిన బస్టాండ్ ఆవరణలోని మరుగుదొడ్డి

ఆధ్యాత్మికం

దేవాలయాలకు ఎలా వెళ్లాలి ?

బాన్సువాడ : ఆలయాలను సందర్శించుకోవడం ద్వారా సుఖ సంతోషాలు చేకూరతాయి. అలాంటి దేవాలయానికి వెళ్లే వారు ఏ పద్ధతులు పాటించాలంటే.. మహిళలు, కన్యలు సాంప్రదాయ దుస్తులు చీరలు, లంగావోణి వంటివి ధరించాలి. జీన్స్, టీషర్టు వంటి ఆధునిక వస్త్రాలను ధరించరాదు. పురుషులైతే పంచఖండువ లేదా కుర్తా పైజామా వంటి సంప్రదాయ వస్త్రాలను ధరించాలి. నుదుట కుంకుమ రంగుతో కూడిన బొట్టును పెట్టుకొని వెళ్లాలి. ప్రత్యేకించి శుక్రవారం అమ్మవారిని దర్శించుకునే మహిళలు పసుపు, తెలుపు, ఎరుపు రంగుల్లో గల పువ్వులను అమ్మవారికి సమర్పించుకుంటే సర్వ సుఖ సంతోషాలు చేకూరతాయి. బాదలన్నీ తొలగిపోయి అష్ట ఐశ్వర్యాలు సిద్ధిస్తాయని శాస్త్రాలు చెబుతున్నాయి.

లీడర్ వాయిస్

సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలి..



బీర్కూర్ : కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలి. 2004 నుంచి అమలులోకి వచ్చిన కంట్రీబ్యూటరీ పెన్షన్ విధానంతో ఉపాధ్యాయులు తీవ్రంగా నష్టపోతున్నారు. ఈ విధానంలో ఉద్యోగ విరమణ పొందిన అనంతరం పెన్షన్ పొందే అవకాశం లేకుండా పోయింది. వెంటనే దీన్ని రద్దు చేసి పాత పెన్షన్ (ఓపియస్) విధానాన్ని అమలు చేయాలి.

- పొట్టిశెట్టి శ్రీనివాస్, పీఆర్టీయూ మండల అధ్యక్షుడు, నసురుల్లాబాద్

పంటల్లో చీడపీడల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు



పురుగు మందును స్ప్రే చేస్తున్నరైతు

మద్నూర్ : ప్రభుత్వం గ్రామాల్లో వ్యవసాయ విస్తీర్ణ అధికారులను నియమించడంతో వారు రైతులకు అందుబాటులో ఉంటూ పంటల్లో ఆశిస్తున్న పురుగుల నివారనకు ఎప్పటికప్పుడు సలహాలను అందజేస్తున్నారు. పత్తి పంటలో ప్రస్తుతం రసం పీల్చేపురుగులు ఎక్కువగా ఆశిస్తున్నాయి. వాటి నివారణకు ఇమిడాక్లోప్రిడ్ 17.5 శాతం ఎస్ఎల్, 50మీ. లీ ఎకరాకు ఏసీఫేట్ 75శాతం ఎస్పీ, 300 గ్రాములు ఎకరానికి లేదా ఎసిటామిప్రిడ్ 20శాతం ఎస్పీ,40గ్రా ఎకరాకు స్ప్రే చేయడం వల్ల నివారించవచ్చు.అదేవిధంగా ఎకరానికి 10పసుపు డబ్బాలకు జిగురుపూసి చేలల్లో అక్కడక్కడ ఉంచినట్లు అయితే తెల్లదోమ వాటికి ఆకర్షించి అతుక్కోవడంతో నివారించవచ్చు. మినుము పంట కాయదశలో ఉంది. ఈ దశలో బూడిదరోగం ఆశించడానికి వీలుంది. దీని నివారణకు వెటబుల్ సల్ఫర్, 80శాతం డబ్లుపీ ఎకరాకు 600గ్రా. లేదా హెక్సాకోనజోల్ 5శాతం ఈసీ 400మి.లీ ఎకరాకు స్ప్రే చేయడం వల్ల నివారించవచ్చు.మినుము పంటకు పొగాకు లద్దెపురుగు ఆశిస్తుంది.నివారణకు ఎమామోక్టీన్, బెంజోమేట్ 5శాతం ఎస్జీ, 80 గ్రా.ఎకరానికి,లేదా ఇండాక్సకార్బ్ 14.5 శాతం 34, 200మీ.లీ ఎకరాకు లేదా ప్రోఫినోఫాస్ 30శాతం ఈసీ, 400మి. లీ.తో స్ప్రే చేయడంతో నివారించవచ్చు.

మరుగుదొడ్డి లేని కుటుంబానికి

ప్రభుత్వ పథకాలు నిలిపివేయాలి: జేసీ


మాట్లాడుతున్న జాయింట్ కలెక్టర్ సత్తయ్య

లింగంపేట : మరుగుదొడ్డి లేని కుటుంబానికి ప్రభుత్వపథకాలు నిలిపివేయాలని అధికారులను ఆదేశించారు. ఆయన మంగళవారం లింగంపేట మండల పరిషత్ కార్యాలయంలో 100శాతం మరుగుదొడ్ల నిర్మాణంపై ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. మండలంలో 7గ్రామాలను 100శాతం మరుగుదొడ్లు గల గ్రామాలుగా గుర్తించినట్లు ఆయన తెలిపారు. జిల్లాలో 115గ్రామాలను గుర్తించినట్లు ఆయన తెలియజేశారు. బహిరంగ మలవిసర్జన చేస్తే రెండు నెలలు జైలు శిక్షవిధిస్తామని హెచ్చరించారు. మహిళాసంఘాలకు చెందిన కుటుంబాలు మరుగుదొడ్డి నిర్మించుకోకపోతే రుణాలు మంజూరు చేయావద్దని ఆయన తెలిపారు. గ్రామంలో ప్రతీ ఒక్కరు ఇంటికో మరుగుదొడ్డిని తప్పని సరిగా నిర్మించుకొవాలన్నారు. మరుగు దోడ్లు వాడటం వలన గ్రామంలో పర్యావరణం పరిశుభ్రంగా ఉంటుందని, తద్వారా వ్యాధులు రాకుండ ఉంటాయన్నారు. కావున ప్రతి ఒక్కరు మరుగుదొడ్డిని ఏర్పాటు చేసుకున్ని ఓడీఎఫ్ గ్రామంగా మారలన్నారు. వ్యక్తి గత మరుగు దోడ్లు నిర్మించుకోవడానికి ప్రభుత్వం 12 వేల రూపాయలను కూడా అందజేస్తుందన్నారు. కార్యక్రమంలో ఆర్డీవో దేవెందర్, తహసీల్దార్ మోతీసింగ్, ఎంపీడీవో శంకర్‌రెడ్డి, ఏపీవో రజని, ఎపీఎం శ్రీనివాస్, ఈవోపీఆర్డీ వెంకటేశం, సర్పంచ్‌లు బాల్‌రెడ్డి, కిష్టయ్య, సురేందర్‌గౌడ్, కార్యదర్శులు రాజయ్య, రమేష్, శ్రీనివాస్ తదితరులు పల్గొన్నారు.

కొనసాగుతున్న తపాలా ఉద్యోగుల సమ్మె

కామారెడ్డిటౌన్: తమ డిమాండ్‌లను పరిష్కరించాలని ఆల్ఇండియా గ్రామీణడాక్ సేవక్ పిలుపు మేరకు తపాలా ఉద్యోగులు కామారె డ్డి పోస్టల్ కార్యాలయం ముందు చేపడుతున్న సమ్మె మంగళవారం 7వ రోజుకు చేరుకుంది. ఏఐజీడీఎస్‌యూ సూచించిన సవరణలతో సహా జీడీఎస్ కమిటి రిపోర్టు అమలు చేయాలని, జీడీఎస్‌లకు 8 గంటలు పని కల్పించి సివిల్ సర్వెంటు హోదా కల్పించాలని తదితర డిమాండ్‌లను పరిష్కరించాలని ఉద్యోగులు డిమాండ్ చేశారు.కార్యక్రమంలో ఉద్యోగులు వెంకట్‌రాంరెడ్డి, రాజేశ్వర్‌రావు తదితరులున్నారు.

ఎట్టకేలకు దొంగతనం

కేసును ఛేదించిన పోలీసులు


నిజాంసాగర్ : మండలంలోని తుంకిపల్లి గ్రామంలో జులై 31వ తేదిన జరిగిన దోంగతనం కేసులో ఎట్టకేలకు నిజాంసాగర్ పోలీసులు కేసును ఛేదించారు. ఈ దోంగతనం కేసులో 26వేలనగదు, రెండున్నర తులాల భంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకుని దోంగతనం కేసులో కుర్మ బాలామణి, మల్గొండ లను మంగళవారం అరెస్టు చేసి, రిమాండ్‌కు పంపినట్లు ఎస్సై అంతిరెడ్డి తెలిపారు. మండలంలోని తుంకిపల్లి గ్రామ శివారు గ్రామమైన తుంకిపల్లి తాండాలో జులై 31వ తేదీన రమావత్ గోపిసింగ్ అనే వ్యక్తి ఇంట్లో ఎవ్వరు లేని సమయంలో కోమలంచ గ్రామానికి చెందిన కుర్మ రాజశేఖర్ తలుపులు పగులగొట్టి ఇంట్లోకి ప్రవేశించి, బీరువాలో ఉన్న రూ. 26 వేల నగదుతో పాటు, రెండున్నర తులాల ఆభరణాలను దోచుకెళ్లాడు. ఈ దోంగతనం కేసును పోలీసులు అన్ని కోణాలలో పరిశోదనజరిపి రాజశేఖర్‌ను విచారించడంతో దోంగతనాన్ని ఒప్పుకోగా, అగస్టు 1వ తేదీన కుర్మ రాజశేఖర్‌ను అరెస్టు చేసి రిమాండ్‌కు పంపారు. దొంగిలించిన ఆభరణాలు రాజశేఖర్ తల్లిదండ్రులైన కుర్మ బాలమణి, మల్లుగోండ వద్ద దాచి ఉంచారని ఆయన తెలిపారు. దొంగతనం సోత్తును రికవరీ చేసేంధుకుపోలీసులు అన్ని కోణాలలో తల్లిదండ్రులను విచారించగా తమ కుమారుడు రాజశేఖర్ దొంగతనం చేసిన సోత్తు తమ వద్దే ఉందని తెలుపగా, సోత్తును రికవరీ చేసుకుని తల్లిదండ్రులపై కేసు నమోదు చేశామని ఆయన వెల్లడించారు. ఈ దోంగతనానికి పాల్పడ్డ రాజశేఖర్‌పై బాన్సువాడ పోలీస్‌స్టేషన్‌లో 2కేసులు, లింగంపేట్‌లో 1 కేసు, నిజాంసాగర్‌లో 1 కేసు నమోదు కావడమే కాకుండా గతంలో జైలు శిక్ష అనుభవించాడని ఎస్సై తెలిపారు.


కేసు వివరాలను వెల్లడిస్తున్న ఎస్సై

గల్లంతైన వ్యక్తి శవం లభ్యం

గాంధారి: ఈ నెల 19న రాత్రి గల్లంతైన వ్యక్తి శవం ఎట్టకేలకు గుజ్జుల్ డ్యాంలో దొరికింది. వివరాల్లోకి వెళితే దుర్గం గ్రామ పంచాంయతీ పరిధిలోని లొంక తండాకు చెందిన తేజావత్ దేవీసింగ్(30) ఈ నెల 19న గాందారిలో పనులు ముగించుకోని స్వంతగ్రామానికి వెళుతుండగా గుజ్జుల్ తండా లొంకతండా మధ్యలో గుజ్జుల్ వాగుపై ప్రవహిస్తున్న వరద నీటికి ద్విచక్ర వాహనంతో సహా కొట్టుకుపోయిన దేవీసింగ్ మృతదేహాన్ని సోమవారం రెస్క్యూ టీం సిబ్బంది బయటకు తీశారు. దేవిసింగ్ కోసం 20 వ తేదీ నుంచి రెస్క్యూ టీం గుజ్జుల్ డ్యాంలో గాలింపు చర్యలు చేపట్టగా మంగళవారం గుజ్జుల్‌డ్యాంలో దేవీసింగ్ మృతదేహం లభ్యమైంది.మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు.పంచనామాను ఏఎస్సై దత్తాద్రిగౌడ్,రెవెన్యూ అధికారులు నిర్వహించారు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

ప్రాజెక్టుల సమాచారం



	గరిష్ఠ మట్టం (అడుగుల్లో)	ప్రస్తుత మట్టం (అడుగుల్లో)	గరిష్ఠ నిల్వ (టీఎంసీల్లో)	ప్రస్తుత నిల్వ (టీఎంసీల్లో)	నీటి చేరిక (క్యూసెక్కుల్లో)	విడుదల (క్యూసెక్కుల్లో)
శ్రీరాంసాగర్	1,091.90	1,067.40	90.31	24.227	41,340	500
నిజాంసాగర్	1,405.00	1,383.50	17.802	2.056	1049	179

బంగారం ధరలు



బిస్కెట్ బంగారం	10 గ్రాములకు	రూ.	30,250
ఆర్నమెంట్ బంగారం	10 గ్రాములకు	రూ.	29,850
వెండి	10 గ్రాములకు	రూ.	425

సినిమా గైడ్ కామారెడ్డి



ప్రియా70 ఎంఎం	..	నేనే రాజు నేనే మంత్రి
ప్రియా 35 ఎంఎం	..	ఫిదా
శాంతి	..	లై
దర్శన్	..	జయ జానకి నాయక

వినాయక నిమజ్జనం ఖర్చులు తగ్గించి

గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలి: ఎస్పీ శ్వేతారెడ్డి


మాట్లాడుతున్న ఎస్పీ శ్వేతారెడ్డి

కామారెడ్డి రూరల్ : గణేష్ నవరాత్రులు, నిమజ్జన ఉత్సవాల్లో భాగంగా యువకులు పెట్టే ఖర్చులను తగ్గించి అవే డబ్బులను ఆలయాలతో సమానమైన పాఠశాలల అభివృద్ధితో పాటు గ్రామాల అభివృద్ధికి వెచ్చిస్తే ఆదర్శంగా నిలుస్తాయని ఎస్పీ శ్వేత అన్నారు. మంగళవారం కామారెడ్డి మండలం అడ్లూర్‌లో గణేష్ ఉత్సవాల సందర్భంగా శాంతి కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...నవరాత్రుల్లో ఒక్కో గ్రామంలో సుమారు రూ.5 లక్షల వరకు సెట్టింగ్‌లు, భారీ వినాయకులు, సౌండ్ సిస్టమ్‌లు తదితర వాటికి వెచ్చిస్తున్నారన్నారు. నామమాత్రంగా మండపాలను నిర్మించి మట్టితో తయారు చేసిన వినాయకులను ప్రతిష్టించి అక్కడే ఏర్పాటు చేసుకున్న నీటిలో నిమజ్జనం చేస్తే ఖర్చు తగ్గడంతో పాటు పర్యావరణ కాలుష్యం బారి నుంచి కాపాడిన వారవుతారన్నారు. ఇక్కడ పొదుపు చేసిన డబ్బులను గ్రామంలోని పాఠశాలలు, గ్రామంలో సీసీరోడ్లు, మురికి కాలువలు తదితర కనీస సౌకర్యాల కల్పనకు వెచ్చిస్తే గ్రామాలు ఆదర్శవంతంగా మారుతాయన్నారు. శాంతి యుతంగా గ్రామంలో పండగను జరుపుకోవాలని సూచించారు. ఎలాంటి అల్లర్లు సృష్టించినా బాధ్యులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. మండపాల వద్ద, నిమజ్జనం రోజున చేసే సెట్టింగుల వద్ద విద్యుత్ వైర్లతో జాగ్రత్తగా ఉండాలని సూచించారు. సమావేశంలో సర్పంచ్ రాములు, ఉపసర్పంచ్ సమద్, ఎంపీటీసీ గరిగె సుజాత, కో-ఆప్షన్ సభ్యుడు అబ్దుల్ హఫీజ్, వీడీసీ అధ్యక్షుడు మేడిపల్లి నర్సింలు, టీఆర్ఎస్ అధ్యక్షుడు కుంబాల ఎల్లయ్య, ప్రధానోపాధ్యాయులు బాలాగౌడ్, చంద్రునాయక్, వీఆర్వో నరేందర్‌రెడ్డి, ఎస్సై సంతోష్‌కుమార్‌తో పాటు వివిధ యువజన సంఘాల ప్రతినిధులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

మండపాల నిర్వాహకులు పేర్లను నమోదు చేసుకోవాలి..

కామారెడ్డి:జిల్లాలోని గణేష్ మండలి నిర్వాహకులు స్థానికంగా ఉన్న పోలీ సు స్టేషన్లలో తమ మండలి వివరాలను తప్పని సరిగా నమోదు చేసుకోవాలని ఎస్పీ శ్వేతారెడ్డి ఒక ప్రకటనలో మంగళవారం కోరారు. పోలీసుల కుఇ చ్చే దరఖాస్తు పత్రంలో అడిగిన అన్ని వివరాలను పూర్తిగా నమోదు చేసి గ ణేష్ ప్రతిష్ఠాపనకన్న ముందుగా పోలీసు శాఖ నుంచి అనుమతి పొందాలని కోరారు. అదే విధంగా గణేష్ ప్రతిష్ఠాపన చేయు స్థలం యాజమాని అనుమతి పత్రంతో పాటు మైక్ ఫర్మిషన్, విద్యుత్ శాఖ అధికారుల పర్మిషన్ కూడా సంబంధిత దరఖాస్తు పత్రంతో జతపర్చాలన్నారు. రోడ్డు పైన ప్రజలకు ఇబ్బంది కలుగకుండా ఒక పక్కన గణేష్ మండపం ఉండే విధం గా చూసుకోవాలన్నారు.అన్ని నియమాలను నిర్వహకులు పాటించినట్లయితే పోలీసు శాఖ వారు అన్ని శాఖల సమన్వయంతో పండుగను శాంతియుత వాతావరణం లో జరుపుకోవడానికి ఆస్కారం ఉంటుందని తెలిపారు.

ఎంఆర్ టీకాపై అపోహలు వద్దు: డీఎంహెచ్‌వో

కామారెడ్డిటౌన్: ఎంఆర్ వ్యాక్సిన్‌పై అపోహలు వద్దని, ఈ వ్యాక్సిన్ టీకా వల్ల ఎలాంటి సైడ్ ఎఫెక్ట్ ఉండవని డీఎంహెచ్‌వో మధుశ్రీ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలో ఎంఆర్ వ్యాక్సిన్ టీకాల కార్యక్రమాన్ని ఆయా పాఠశాలలో తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా డీఎంహెచ్‌వో మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటి వరకు 21120 మంది ఎంఆర్ వ్యాక్సిన్ టీకా వేసామన్నారు. జిల్లాలో లక్ష్యాన్ని పూర్తి చేస్తామన్నారు. 9 నెలల నుంచి 15 యేళ్లలోపు ప్రతీ ఒక్కరు ఈ టీకాను వేయించుకోవాలని కోరారు. తట్టు, రూబెల్లాను తరిమికొడదామని పిలుపునిచ్చారు.కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు

ఇంటర్వ్యూ

మండలంలో 4881 ఎకరాల్లో పంటల సాగు



శ్రీనివాస్‌రావు, ఏవో కామారెడ్డి

ఆంధ్రజ్యోతి : మండలంలో ఎన్ని ఎకరాల్లో పంటలు సాగవుతున్నాయి?

ఏవో : మండలంలోని 17 గ్రామ పంచాయతీల పరిధిలో ఈ ఖరీఫ్ సీజన్‌లో 4881 ఎకరాల్లో పంటలు సాగవుతున్నాయి.

ఆంధ్రజ్యోతి : ఏయే పంటలు, ఎన్ని ఎకరాల్లో సాగవుతున్నాయి?

ఏవో : వరి 233, మొక్కజొన్న 2157, చెరుకు 897, సోయా 1347, పత్తి 247 ఎకరాల్లో ఈ ఖరీఫ్‌లో పంటలు సాగవుతున్నాయి.

ఆంధ్రజ్యోతి : 50 శాతం సబ్సిడీపై ఏ ఏ విత్తనాలు సరఫరా చేశారు?

ఏవో : పెద్ద జనుము, జీలుగ, సోయాబీన్, వరి, పెసర, మినుములు, కందులు, మొక్కజొన్నలు సబ్సిడీపై రైతులకు పంపిణీ చేయడం జరిగింది.

ఆంధ్రజ్యోతి : రైతులకు ఏఏ ఎరువులు అందుబాటులో ఉన్నాయి?

ఏవో : యూరియా 239 టన్నులు, కాంప్లెక్స్ 174, పొటాష్ 46, డీఏపీ 12, ఎస్ఎస్‌పీ 21 టన్నుల ఎరువులు ఫర్టిలైజర్ దుకాణాల్లో రైతులకు అందుబాటులో ఉన్నాయి.

ఆంధ్రజ్యోతి : మండలంలో రైతు సమగ్ర సర్వే ఎంతవరకు పూర్తయింది?

ఏవో : గత నెల వరకు 93 శాతం రైతు సమగ్ర సర్వే పూర్తయింది. అయితే సర్వేలో నమోదు కాని రైతుల ఇళ్ల వద్దకు వెళ్లి ఏఈఓలు సర్వే నిర్వహిస్తున్నారు.

ఆంధ్రజ్యోతి : మండలంలో వర్షపాతం వివరాలు?

ఏవో : సాధారణ వర్షపాతం 295.1 మిల్లీ మీటర్లు కురవాల్సి ఉండగా గత నెలాఖరు వరకు 365.6 మిల్లీ మీటర్లు కురిసింది.

- కామారెడ్డి రూరల్

ప్రమాదం జరిగేవరకు స్పందించరా ?

- వర్షానికి కూలిన అడ్లూర్ పాఠశాల భవనం పై కప్పు
- స్పందించని అధికారులు

కామారెడ్డి రూరల్ : ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య బోధనతో పాటు అన్నిరకాల వసతులు కల్పిస్తున్నామని గొప్పలు చెప్పుకునే అధికారులు, ప్రజాప్రతినిధులకు శిథిలావస్థకు చేరుకుని పై పెచ్చులూడిపడుతున్నా కనిపించడం లేదా అని విద్యార్థుల తల్లిదండ్రులతో పాటు గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కామారెడ్డి మండలం అడ్లూర్ ప్రాథమిక పాఠశాల భవనం సుమారు 60 ఏళ్ల క్రితం నిర్మించగా అది ప్రస్తుతం పూర్తిగా శిథిలావస్థకు చేరుకుంది. గత కొన్ని సంవత్సరాలుగా భవనం పై పెచ్చులూడుతూ కింద పడుతున్నాయని, భవనం పూర్తిగా కూలిపోకముందే దానిని తొలగించి కొత్త భవనం నిర్మించాలని పలుమార్లు అధికారులు, ప్రజాప్రతినిధుల దృష్టికి సైతం తీసుకువెళ్లారు. అయినా వారిలో ఎలాంటి చలనం లేకపోవడంతో గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు భవనం పై కప్పు కూలింది. అయితే వర్షం పడుతుండడంతో విద్యార్థులను ఇతర గదుల్లో ఉంచడంతో పెద్ద ప్రమాదం తప్పిందని ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రులు ఊపిరి పీల్చుకున్నారు. అయినా ఈ భవనం ఎప్పుడు కూలిపోతుందో,ఎలాంటి ప్రమాదం సంభవిస్తుందోనని తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. భవనం పూర్తిగా కూలిపోకముందే తొలగించి కొత్త భవనం నిర్మించేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.



పాఠశాల పై కప్పు కూలడంతో పడ్డ మట్టి

పెళ్లిళ్లు తల్లిదండ్రులకు భారం కావద్దనే కల్యాణ లక్ష్మి పథకం



కామారెడ్డిలో కల్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేస్తున్న ప్రభుత్వ విప్

- ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్

కామారెడ్డి: పేదింటి ఆడపిల్లల పెళ్లిళ్ల తల్లిదండ్రులకు భారం కావద్దని కల్యాణ లక్ష్మి పథకాన్ని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు ప్రవేశ పెట్టారని ప్రభుత్వ విప్ గంపగోవర్ధన్ అన్నారు. మంగళవారం కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ఆర్అండ్‌బీ అతిథి గృహంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నియోజకవర్గంలోని 91 మందికి రూ.46.41 లక్షల చెక్కులను ప్రభుత్వ విప్ పంపిణీ చేశారు. ముఖ్యమంత్రి కేసీఆర్ పేద ప్రజలను ఆదుకోవాలనే సంకల్పంతో ఎన్నో సంక్షేమ కార్యక్రమాలను ప్రవేశపెడుతున్నారన్నారు.అందులో భాగంగానే కల్యాణ లక్ష్మి, షాదీముబారాక్ పథకాలను ప్రవేశపెట్టారన్నారు. ప్రభుత్వం పెట్టిన కల్యాణ లక్ష్మి పథకాన్ని పేద ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో జడ్పీటీసీ నందరమేష్,గండ్రమధుసూదన్‌రావు, ఎంపీపీ మంగమ్మ, డీసీసీబీ వైస్ చైర్మన్ పరికే ప్రేమ్‌కుమార్, బల్వంత్‌రావు, కమలాకర్‌రావు, పిప్పిరి ఆంజనేయులు, పిప్పిరి వెంకటి, నిట్టు వేణుగోపాల్‌రావు, పున్న రాజేశ్వర్, బాణాల అమృతారెడ్డి, లక్ష్మీపతియాదవ్, నర్సారెడ్డి పాల్గొన్నారు.

గ్రామపంచాయతీ భవనం పరిశీలన

భిక్కనూరు: మండలకేంద్రంలోని నూతనంగా నిర్మించిన గ్రామపంచాయతీ భవనాన్ని మంగళవారం ప్రభుత్వవిప్ పరిశీలించారు. 24న గ్రామపంచాయతీ భవనం ప్రారంభోత్సవానికి పంచాయితీ రాజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు రానున్న నేపథ్యంలో గ్రామపంచాయతీ భవనాన్ని పరిశీలించి కాంట్రాక్టర్‌కు పలు సూచనలు చేశారు. నూతన గ్రామపంచాయితీ భవనాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దాలని ఈ సందర్భంగా ప్రభుత్వవిప్ సూచించారు.

సిద్ధరామేశ్వర ఆలయ హుండీ ఆదాయం రూ.4.82లక్షలు



ఆలయ హుండీ డబ్బులను లెక్కిస్తున్న దృశ్యం

భిక్కనూరు: మండలకేంద్రంలోని దక్షిణకాశీగా బాసిల్లుతున్న సిద్ధరామేశ్వర ఆలయ హుండీని మంగళవారం లెక్కించారు. ఈ సందర్భంగా ఆలయ ఈవో మాట్లాడుతూ శ్రావణ మాస ఉత్సవాల్లో భాగంగా ఆలయ హుండీ ఆదాయం రూ.4లక్షల82వేల830 వచ్చినట్లు తెలిపారు. ఈ సందర్భంగా శ్రావణ మాస ఉత్సవాల విజయవంతానికి కృషి చేసిన ప్రతిఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ట్రస్ట్ చెర్మన్ ప్రభులింగప్ప, అఖిలపక్షం నాయకులు మహిపాల్‌రెడ్డి, లింబాద్రి, శంకరప్ప, భక్తులు, ఆలయ సిబ్బంది, అర్చకులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని ఐకేపీ ఉద్యోగుల వినూత్న నిరసన

కామారెడ్డి రూరల్ : జిల్లాలో ఐకేపీలో విధులు నిర్వహిస్తున్న అకౌంటెంట్లు, కంప్యూటర్ ఆపరేటర్లు, అటెండర్ల సమస్యలు పరిష్కరించాలని ఐకేపీ ఉద్యోగులు మంగళవారం ఆర్డీవో కార్యాలయం వద్ద నిర్వహిస్తున్న నిరవధిక సమ్మెలో వినూత్న నిరసన తెలిపారు. మహిళలు బతుకమ్మ ఆడగా, పురుషులు అసోయ్‌దులా ఆడి తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తాము ఐకేపీలో గత 12 సంవత్సరాల నుంచి విధులు నిర్వహిస్తున్నామని, తమకు చాలీ చాలని వేతనాలు ఉన్నాయని, వెంటనే ప్రభుత్వం స్పందించి తమ ఉద్యోగాలను క్రమబద్ధీకరించాలని కోరారు.తమకు కనీస వేతనం నెలకు రూ.18500 చెల్లించాలని కోరారు. అటెండర్లకు కనీసం రూ.10500 ఇవ్వాలన్నారు. ఆరోగ్య భద్రత కోసం ఆరోగ్య బీమా కార్యక్రమంలో స్వర్ణలత, సుధాకర్, సాయిలు, రమేశ్‌బాబు, తిరుపతిరెడ్డి, సాయిలు, రాధిక, అనిల, లత, రాజు, సుధాకర్, దత్తు, నరేందర్, రాజేందర్‌గౌడ్, నర్సింగ్, మనోజ్, జబ్బర్‌ఖాన్, వెంకటేశ్వర్‌రెడ్డి, స్వరూప పాల్గొన్నారు.

న్యాయవాదులపై దాడికి నిరసనగా నేడు విధుల బహిష్కరణ

కామారెడ్డి: కామారెడ్డిలో ఈ నెల 11న మున్సిపల్ కార్యాలయం ఎదుట అన్ని అనుమతులతో నిర్వహించాల్సిన అమరవీరుల స్ఫూర్తి యాత్ర బహిరంగ సభ శిబిరంపై దాడి చేసి న్యాయవాదులు వి.ఎల్. నర్సింహారెడ్డి, నవీన్‌లపై దాడిని మంగళవారం కామారెడ్డి బార్ అసోసియేషన్ ప్రతినిధులు తీవ్రంగా ఖండించారు. అత్యవసర సమావేశం ఏర్పాటు చేసి సంఘటన జరిగిన రోజు దాడి చేసి న్యాయవాదులతో పాటు విద్యార్థులను గాయపర్చిన వారిని వెంటనే అరెస్టు చేయాలని న్యాయవాది నర్సింహారెడ్డిపై బనాయించిన అక్రమ పోలీసు కేసును వెంటనే రద్దు చేయాలని సమావేశంలో ఏకగ్రీవంగా తీర్మాణం చేశారు. ఈ సంఘటనను తెలియజేస్తూ పోలీసు ఉన్నతాధికారులకు, మానవ హక్కుల మిషన్ నివేదించాలని తిర్మాణించారు. ఈ సంఘటనకు నిరసనగా బుధవారం కామారెడ్డిలో అన్ని కోర్టుల్లో న్యాయవాదులు విధులు బహిష్కరించి నిరసన తెలియజేయాలని సమావేశంలో తీర్మానించినట్లు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు రత్నకర్‌రావు తెలిపారు. ఈ సమావేశంలో అసోసియేషన్ ప్రతినిధులు చింతల గోపి, సురేందర్‌రెడ్డి, శంకర్‌రెడ్డి, జగన్నాథం, నరేందర్‌రెడ్డి, సిద్ధిరాములు, దామోదర్‌రెడ్డి, రాజగోపాల్‌గౌడ్, వెంకట్‌రెడ్డి, రవీంద్రప్రసాద్, శ్రీనివాస్‌రెడ్డి, గోవర్ధన్ పాల్గొన్నారు.

మాచారెడ్డిలో కొనసాగుతున్న ప్రజా వేదిక



ప్రజా వేదికలో పనుల వివరాలను పరిశీలిస్తున్న అధికారులు

మాచారెడ్డి: మండలంలో ఎన్ఆర్ఈజీఎస్ పనుల ప్రజా వేదిక కొనసాగుతోంది. ఏడాది పాటు కొనసాగిన పనుల పై సామాజిక తనిఖీ బృందం గ్రామాల్లో క్షేత్ర పరిశీలన చేసి ఇంటింటికి తిరుగుతూ పనుల వివరాలను సేకరించారు. 2016 ఏప్రిల్ 1 నుంచి 2017 ఏప్రిల్ 31వ తేదీ వరకు జరిగిన పనులను సామాజిక తనిఖీ బృందం తనిఖీ చేశారు. ప్రజా వేదికలో మస్టర్లలో పేర్లు సరిగా రాయకపోవడం, గిట్టుబాటులు ఒకరి పేరు మీద మరొకర్కు పని చేయడం, జాబ్ కార్డు కోసం దరఖాస్తు పెట్టుకున్న ఇవ్వకపోవడం కొంత మంది కూలీలు కొన్ని రోజులు పని చేస్తే ఎక్కువ రోజు పని చేసినట్లు చూయించడం, ఉపాధి హామీ కూలీల డబ్బుల పంపిణీలో డబ్బులు వసూళ్ళ చేయడం తదితర అంశాలు ప్రజా వేదికలో వెలుగులోకి వచ్చాయి. 24 గ్రామ పంచాయతీల్లో జరిగిన పనులను సుమారు 16 గ్రామాలు పూర్తయ్యాయి. మిగిలిన గ్రామాలు ప్రజా వేదికలో వివరాల పరిశీలన కొనసాగుతుంది. మాచారెడ్డి మండలం ఎన్ఆర్ఈజీఎస్ మొత్తం 4537 పనులకు గాను రూ.15,22,56,834ల పనులు జరిగింది. దీంతో జిల్లాలో మొదటి స్థానంలో నిలిచింది. అవినీతి జరిగిన పనుల పై సంబంధిత ఫీల్డ్ అసిస్టెంట్లపై రివరీకి ఏపీడీ సాయన్న ఆదేశాలు జారీ చేశారు. ప్రజా వేదికకు అధికారులు, ప్రజా ప్రతినిధులు సామాజిక తనిఖీ బృందం, ఫీల్డ్ అసిస్టెంట్లు తప్ప ఉపాధి కూలీలు, ప్రజలు హాజరు కాలేదు. దీంతో ప్రజావేదికలో వాస్తవలు బయటకు రాకుండాపోయాయి. కార్యక్రమంలో ఎంపీపీ లోయపల్లి నర్సింహరావు, డీవీవో నారాయణ, ఎస్ఆర్పీలు కుమార్, శరత్, ఎంపీడీవో లక్ష్మణ్, ఏపీవో రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

హలో.. హలో..

కామారెడ్డి మున్సిపల్ అధికారుల ఫోన్ నెంబర్లు

మున్సిపల్ చైర్‌పర్సన్	..	9849747047
వైస్ చైర్మన్	..	9848278690
మున్సిపల్ కమిషనర్	..	9849907825
ఏఈ	..	9849907822
ఆర్‌ఐ	..	8331895732
టీపీవో	..	9849907824

విద్యార్థులకు 25 కుర్చీలు, 50 జతల పాదరక్షల వితరణ

ఎల్లారెడ్డి టౌన్ :మండలంలోని లింగారెడ్డిపేట గ్రాంలోని ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులతో పాటూ అంగన్‌వాడీ కేంద్రంలోని విద్యార్థులకు హైదరాబాద్‌కు చెందిన ఈసీఎస్ ఫౌండేషన్‌కు చెందిన చంద్రశేకరన్ తరుపున కుర్చీలు, పాదరక్షలను ఎంఈవో వెంకటేశం చేతుల మీదుగా అందజేశారు. ప్రాథమిక పాఠశాలలోని 50 మంది విద్యార్థులకు ఉచితంగా 50 జతల పాదరక్షలను, అంగన్‌వాడీ సెంటర్‌లోని పిల్లలకోసం 25 మినీ కుర్చీలను అందజేయడంతో పాటూ గ్రామానికి మైక్‌సెట్‌ను అందించారు. కాగా ఈసీఎస్ ఫౌండేషన్ తరుపున ఇప్పటివరకు గ్రామంలో రెండున్నర లక్షల రూపాయలను ఫౌండేషన్ తరుపున ఖర్చు చేసినట్లు గ్రామస్థులు తెలిపారు.

ఇంటర్వ్యూ

గాంధారిలో వేగవంతంగా వంట గదుల నిర్మాణం



హరిబాబు, ఉపాధిహామీ ఈసీ

ఆంధ్రజ్యోతి: మండలంలో ఎన్ఆర్ఈజీఎస్‌లో ఎన్ని వంట గదులు మంజూరయ్యాయి?

ఈసీ: మండలంలో 7 వంటగదులు మంజూరయ్యాయి. గాంధారి గ్రామ పంచాయతీ పరిధిలో రెండు, పెట్ సంగెం 1, పోతంగల్ 1, రామలక్ష్మన్ పల్లి 1, నాగ్లూర్ 1 చొప్పున మంజూరయ్యాయి. వీటి పనులు కూడా నిర్మాణంలో ఉన్నాయి.

ఆంధ్రజ్యోతి: ప్రభుత్వ పాఠశాలలో మండలంలో ఎన్ని మరుగుదొడ్లు మంజూరయ్యాయి?

ఈసీ:మండలంలో 4 మరుగుదొడ్లు మంజూరయ్యాయి. 1 పెట్‌సంగెం, సితాయిపల్లి 1, రామలక్ష్మన్‌పల్లి1, గుర్జాల్ 1 మంజూరయ్యాయి. వీటి పనులు నిర్మాణ దశలో ఉన్నాయి.

ఆంధ్రజ్యోతి:హరితహారంలో మొక్కలు ఇప్పటివరకు ఎన్ని నాటారు?

ఈసీ: హరితహారంలో మండలంలో అన్ని గ్రామ పంచాయతీల్లో కలిసి 5లక్షల25 వేల మొక్కలను నాటడం జరిగింది.

ఆంధ్రజ్యోతి:ఉపాధిహామీలో ఎన్ని మొక్కలు నాటాలనే లక్ష్యం ఉంది?

ఈసీ: ప్రభుత్వం 5 లక్షల 19వేలు మొక్కలు మండలంలో నాటాలని ఉండే కాని 5.25లక్షల మొక్కలను నాటాం. అనుకున్న లక్ష్యం పూర్తి చేశాం.

- గాంధారి

సమస్యలకు నిలయం.. చద్మల్‌తండా

- బురద మయంతో కంపు కొడుతున్న రోడ్లు

గాంధారి: మండలంలోని చద్మల్ తండాలో రోడ్లపై బురద నీరు ప్రవహిస్తుండడంతో తండా వాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోంటున్నారు. చద్మల్ తండాలో ప్రధాన రహదారులపై మురుగు నీరు ప్రవహిస్తుండడంతో తండా వాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోంటున్నారు. ప్రభుత్వం ఓ వైపూ సానిటేషన్ వంద శాతం మరుగుదొడ్లు నిర్మించుకోవాలని ప్రచారం చేస్తున్న చద్మల్‌లో మాత్రం అభివృద్ది ఎక్కడ వేసిన గొంగడి అక్కడి లాగే ఉందని తండా వాసులు పెర్కోన్నారు. తండాలో డ్రైనేజీ వ్యవస్థ సక్రమంగా లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోంటున్నారు. రోడ్డుపై



తండాలో రోడ్డుపై పారుతున్న బురద నీరు

నడవాలంటే బురదలోంచి నడవాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని ప్రజలు పెర్కోన్నారు. దీంతో పాటు చెత్తా, చెదారం అంతా రోడ్లపై ఉండడంతో దోమలు, ఈగలు విపరీతంగా పెరిగి రోగాల భారీన పడే పరిస్థితి ఉందని ప్రజలు పెర్కోన్నారు.సానిటేషన్ అంతంతమాత్రనే ఉండడంతో అభివృద్ధి ఎంత మాత్రం ఉందని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.తండాలో డ్రైనెజీలను నిర్మించి రోడ్లపై మురికి నీరు నిల్వకుండా చేయాలని ప్రజలు కోరుతున్నారు. ఈ విషయమై ఈవోపీ ఆర్డీ అనంద్‌ను సానిటేషన్‌పై వివరణ కోరగా రోడ్లపై మురికి నీరు లేకుండా చూడాలని పంచాయతీ కార్యదర్శికి అదేశించామన్నారు.

జిల్లాకు నాలుగు గోదాంలు మంజూరు

- ఉమ్మడి జిల్లా వ్యవసాయ మార్కెటింగ్ శాఖ డీఈఈ గణేష్



దుకాణ సముదాయం కోసం స్థలాన్ని పరిశీలిస్తున్న అధికారులు

ఎల్లారెడ్డి టౌన్ : కామారెడ్డి జిల్లాకు నాలుగు 2500 మెట్రిక్ టన్నుల గోదాంలు మంజూరైనట్లు ఉమ్మడి జిల్లా వ్యవసాయ మార్కెటింగ్ శాఖ డీఈఈ గణేష్ అన్నారు. మంగళవారం ఎల్లారెడ్డిలోని మార్కెట్ కమిటీని సందర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జిల్లాలోని ఎల్లారెడ్డి, బాన్సువాడ, నాగిరెడ్డిపేట, మాచారెడ్డి మండలాలలోని ఒక్కో మార్కెట్ కమిటీలకు 2500 మెట్రిక్ టన్నుల సామార్థ్యం గల గోదాంలు మంజూరైనట్లు ఆయన తెలిపారు. ఒక్కో గోదాం ఏర్పాటు కోసం ప్రభుత్వం కోటీ 50లక్షలతో నాలుగు గోదాంలకు మొత్తం 6 కోట్లు మంజూరైనట్లు తెలిపారు. ఇక ఎల్లారెడ్డిలోని మార్కెట్ కమిటీ ఆవరనలో 20 దుకాణ సముదాయాల కోసం 85 లక్షల రూపాయలు మంజూరైనట్లు వారు తెలిపారు. వీటి నిర్మాణాల కోసం ఇప్పటికే స్థలం ఎంపికను కూడా పూర్తి చేశామని రెండుమూడు రోజుల్లో భూమిపూజను చేసి పనులు ప్రారంభించనున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో ఏఈ రవీందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ మారెడ్డి వెంకట్రాంరెడ్డి, తదితరులు ఉన్నారు.

ఖరీఫ్ సాగు కోసం నీటిని విడుదల చేయాలని రైతుల వినతి

- నీరు వదలకుంటే చలో పోచారం చేపడతామని హెచ్చరిక

నాగిరెడ్డి పేట: ఖరీఫ్ పంట సాగు కోసం పోచారం ప్రాజెక్టు నీటిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం తహసీల్దార్ మంత్రూనాయక్‌కు మండల రైతులు వినతిపత్రాన్ని అందజేశారు. పోచారం ప్రాజెక్టులో ఇటీవల కురిసిన వర్షాలకు 15.5ఫీట్ల నీరు వచ్చి చేరడంతో నీటిని విడుదల చేయాలని వారు తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఖరీఫ్ పంట సాగు కాలం చివరి దశలో ఉన్నందున ఇప్పటికే పంట సాగుకు ఆలస్యమైనందున వర్షాలు చివరి దశలోకి వచ్చి ప్రాజెక్టులోకి నీరు వచ్చి చేరడంతో వెంటనే నీటిని విడుదల చేస్తే తాము పంటల సాగు చేస్తామని రైతులు తెలిపారు. సోమవారం నీటి విడుదల విషయమై జాయింట్ కలెక్టర్ సత్తయ్యకు సైతం తాము వినతిపత్రాన్ని అందజేసినట్లు వారు తెలిపారు. తహసీల్దార్‌తో పాటు మండల నీటి పారుదలశాఖ ఏఈ కేశవరెడ్డికి సైతం రైతులు వినతిపత్రాన్ని అందజేశారు. అధికారులు బుధవారం సాయంత్రంలోగా నీటిని విడుదల చేయాలని లేని పక్షంలో తాము నీటి విడుదల కోసం చలో పోచారం ప్రాజెక్టు పాదయాత్రను చేపట్టనున్నట్లు మండల రైతు సంఘం అధ్యక్షుడు బొల్లు నర్సింహరెడ్డి తెలిపారు. బుధవారం సైతం మండల కేంద్రంలో మండల రైతులతో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించబోతున్నట్లు ఆయన ప్రకటించారు. కార్యక్రమంలో వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

సోమిర్యాగాడ్ తండాలో గిరిజన మహిళల ప్రత్యేక పూజలు



నైవేద్యాలతో ఆలయానికి వెళ్తున్న గిరిజన మహిళలు

ఎల్లారెడ్డి టౌన్ : మండలంలోని సోమిర్యాగాడ్ తండాలో మంగళవారం గిరిజన మహిళలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మీసాన్‌పల్లి గ్రామపంచాయతీ పరిధిలోని మీసాన్‌పల్లి, తిమ్మాపూర్, బొల్లారం, భిక్కనూర్ తండాలలోని గిరిజన మహిళలు శ్రావణ మాసంలో 5 మంగళవారాలు ఉపవాసం ఉంటూ 5వ మంగళవారం జై భవాని, జై సేవాలాల్ గురువుకు పాయసాన్ని, మేకలను నైవేద్యంగా సమర్పించుకున్నారు.

ఉద్యోగులు సాముహిక సెలవును విజయవంతం చేయాలి

లింగంపేట: సెప్టెంబర్ 1న తలపెట్టిన సాముహిక సెలవును సీపీఎస్, ఓపీఎస్ ఉద్యోగులు విజయవంతం చేయాలని పీఆర్‌టీయు మండల అధ్యక్షుడు రవిశర్మ అన్నారు. ఈసందర్భంగా మంగళవారం మండలంలోని ఉపాధ్యాయులు సాముహిక సెలవును ఎంఈవో రామస్వామికి అందజేశారు. సీపీఎస్ రద్దు కోసం తలపెట్టిన ఉద్యోగ ఉపాధ్యాయ సాముహిక సెలవుకు పీఆర్‌టీయు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు ఆయన తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి దాని స్థానంలో పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పీఆర్‌టీయు నాయకులు రజనీకాంత్, స్వామి, బాలసింగ్, సిద్దిక్, పారులతో పాటు ఉపాధ్యాయులు ఉన్నారు.

గాంధారిలో..

గాంధారి: సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని గాంధారి ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు మంగళవారం ప్రధానోపాధ్యాయుడు గంగాధర్‌కు సెప్టెంబర్ 1 2017న సీపీఎస్ రద్దు గురించి మాస్ సీఎల్ కొరకు వినతిపత్రాన్ని ప్రధానోపాధ్యాయులు గంగాధర్‌కు వినతిపత్రాన్ని ఉపాధ్యాయులు మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ సీపీఎస్ విధానాన్ని ప్రభుత్వం రద్దు చేసి తమ డిమాండ్‌లను పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో పీఆర్టీయూ నాయకులు మాణిక్యం, సాహేందర్‌నాథ్, జనార్దన్ పాల్గొన్నారు.

సమయపాలన పాటించని ప్రధానోపాధ్యాయుడిపై ఎంఈవో ఆగ్రహం

లింగంపేట : మండలంలోని బోనాల్ ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సందీప్‌కుమార్ సమయపాలన పాటించకుండా విధులకు హాజరుకావడంతో ఎంఈవో రామస్వామి ప్రధానోపాధ్యాయునిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉపాధ్యాయురాలు శ్రావణిని సమయపాలన పాటించాలని హెచ్చరించారు. పాఠశాలలోని రికార్డులను పరిశీలించి రికార్డులు సరిగా లేనందున అసంతృప్తి ఆయన వ్యక్తం చేశారు.

బస్సులను నడపాలని ధర్నా

కామారెడ్డిటౌన్: జిల్లాలో విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా ఆర్టీసీ బస్సులను నడపాలని ఏబీవీపీ ఆధ్వర్యంలో మంగళవారం కొత్తబస్టాండ్ ముందు ధర్నా చేపట్టారు. రామేశ్వరపల్లి, ఉగ్రవాయి, ఆరేపల్లి, తదితర గ్రామాలకు చెందిన కళాశాల విద్యార్థులు కామారెడ్డికి రావడానికి నానా తంటాలు పడుతున్నారని, కరీంనగర్, వేములవాడ,సిద్దిపెటలకు చెందిన బస్సులను ఆపడంలేదని వారు తెలిపారు. కార్యక్రమంలో పట్టణ సంఘటన మంత్రి సుదీర్‌కుమార్; నాయకులు భూపతి, నిఖిల్, రేవంత్, అరవింద్ పాల్గొన్నారు.

పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో....

కళాశాలల సమాయానికి అనుగుణంగా విద్యార్థుల సౌకర్యార్థం బస్‌లను నడిపించాలని పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో డిపో మేనేజర్ కార్యాలయం ముందు ధర్నా చేపట్టారు. చందాపూర్, సంగోజివాడి, కాళోజివాడి, గ్రామాల లోపలికి బస్సులు రావడం లేదన్నారు. కళాశాలల సమయానికి బస్సులు లేకపోవడంతో తరగతులకు అందటం లేదన్నారు.

క్రీడలను పకడ్బందీగా నిర్వహించాలి: ఆర్డీవో

ఎల్లారెడ్డి టౌన్ :మండలంలో 2017-18 విద్యాసంవత్సరానికి గానూ మండల స్థాయి క్రీడలను పకడ్బందీగా నిర్వహించాలని ఎల్లారెడ్డి ఆర్డీవో దేవేందర్‌రెడ్డి తెలిపారు. మంగళవారం ఎంపీడీవో కార్యాలయంలో ఎంఈవో వెంకటేశం అధ్యక్షతన జరిగిన మండలంలోని పీడీలు, పీఈటీల సమావేశంలో ఆయన ముఖ్య అథితిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చేనెల సెప్టెంబర్ 9, 10 తేదీలలో నిర్వహించనున్న మండల స్థాయి క్రీడల నిర్వహాణకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేసుకోవాలని తెలిపారు. ఈ క్రీడల నిర్వహణ కోసం కన్వీనర్‌గా పీఈటీ జయదేవ్, ఆర్గనైజింగ్ సెక్రటరిగా కిష్టయ్యలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో మండలంలోని ప్రధానోపాధ్యాయులు, పీడీలు, పీఈటీలు పాల్గొన్నారు.

డిమాండ్‌లను పరిష్కరించాలని ఈయూ రిలే నిరాహార దీక్ష

కామారెడ్డిటౌన్: టీఎస్ ఆర్టీసీలో కార్మికుల 27 డిమాండ్‌లను పరిష్కరించాలని రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఎంప్లాయీస్ యూనియన్ ఆధ్వర్యంలో మంగళవారం కామారెడ్డి ఆర్టీసీ డిపో ముందు ఒక్క రోజు రిలే నిరాహార దీక్షను చేపట్టారు. ఈ సందర్భంగా డిపో కార్యాలయం ముందు దీక్షలో కార్మికులు కూర్చుని దీక్షను చేపట్టారు. ఈ దీక్షనుద్దేశించి ఎంప్లాయిస్ యనియన్ డిపో అధ్యక్ష, కార్యధర్శులు ఖలీల్,రమేష్‌గౌడ్‌లు మాట్లాడారు.ఎప్రిల్ నుంచి రావాల్సిన పేస్కేల్ వెంటనే అమలు జరగాలని, ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలని, ప్రైవేట్ బస్సుల అక్రమ రవాణ అరికట్టాలని, ఆద్దె బస్సులు రద్దు చేసి ఆర్టీసీ బస్సులను పెంచాలని, అన్ని ఖాళీలను రెగ్యూలర్ ప్రాతిపదికన భర్తీ చేయాలని, ఎంటీడబ్ల్యూ చట్టం ప్రకారం డబుల్ డ్యూటీ డబుల్ వేజెస్ ఇవ్వాలని, కార్మికులపై అధికారుల వేధింపులు మానుకోవాలని తదితర 27 డిమాండ్‌లను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సాయంత్రం దీక్షలో కూర్చున్న కార్మికులకు నిమ్మ రసం ఇచ్చి దీక్షను విరమింపజేశారు.

సూక్తి

మనకోసం చేసే పని మనతోనే అంతరించిపోతుంది. పరుల కోసం చేసేది శాశ్వతంగా నిలుస్తుంది.

జంబ్లింగ్ వర్డ్స్

1. LMIK ▸ ....
2. DYUT ▸ ....
3. ALTS ▸ ....
4 RCKO ▸ ....

- గుర్రాల సాయిసుధ, మెట్‌పల్లి

ఔనా!

2007లో ఓ గూఢచర్యం కేసులో 14 ఉడతలను ఇరాన్ పోలీసులు అరెస్టు చేశారు.



పాండాలకు ఓ ఆసుపత్రి



నలుపు, తెలుపు రంగుల్లో ముద్దుగా కనిపించే పాండాలంటే.. చాలామందికి ఇష్టం. పాండాలను అంతరించిపోతున్న జాతులలో ఒకటిగా గుర్తించారు. వీటిని పరిరక్షించడానికి పర్యావరణవేత్తలతో పాటు పలు స్వచ్ఛంద సంస్థలు ఎన్నో చర్యలు తీసుకుంటున్నాయి. అందులో భాగంగానే 'చైనా కన్జర్వేషన్ అండ్ రీసెర్చ్ సెంటర్ ఫర్ ది గెయింట్ పాండా (సీసీఆర్‌సీజీపీ) పనిచేస్తుంది. రోజు రోజుకీ తగ్గిపోతున్న పాండాల సంఖ్యను అభివృద్ధి చేయాలనే సంకల్పంతో చైనా ప్రభుత్వం 'డుజియాంగ్యాన్' నగరంలో పాండాల కోసమే ప్రత్యేకంగా ఓ ఆసుపత్రిని 2012లో ప్రారంభించింది. ఇది ప్రపంచంలోనే తొలి పాండా ఆసుపత్రి.

జలుబు చేసినా.. జ్వరం వచ్చినా.. డాక్టరు దగ్గరకు వెళుతుంటాం. మరి పాండాలకు జబ్బు చేస్తే? అనారోగ్యంతో అవి బాధపడుతుంటే? అందుకే వాటికోసం ప్రత్యేకంగా ఓ ఆసుపత్రి ఉంది. అందులో పాండాలను ఎంతో బాధ్యతగా చూసుకుంటారు. ప్రతి రోజూ హెల్త్ చెకప్‌లు చేస్తారు.. మంచి భోజనాన్ని అందిస్తారు. ఇది పాండాల పునరావాస కేంద్రం కూడా. అంతేకాదు ఇక్కడ పాండాలపై పరిశోధనలు చేస్తారు.

పాండాలపై పరిశోధన చేసిన తొమ్మిదిమంది వైద్యులు ఈ హాస్పిటల్‌లో పని చేస్తున్నారు. ఈ వైద్య బృందం పాండాలకి ఎలాంటి వ్యాధులు రాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటుంది. పాండాలు వ్యాధుల భారినా పడితే తక్షణమే వాటికి వైద్యం చేస్తారు. పాండాల సంతతిని అభివృద్ధి చెందేలా ఆసుపత్రి వైద్యులు కృషి చేస్తారు. అత్యున్నత సాంకేతిక వ్యవస్థ ఈ ఆసుపత్రిలో ఉంది. ఇది కేవలం పాండాల ఆరోగ్యాన్ని పరిరక్షించే ఆసుపత్రి మాత్రమే కాదు ఇది పాండాల ఉనికిని కాపాడే సంస్థగా కూడా పనిచేస్తుంది. ఈ ఆసుపత్రిలో మొత్తం 33 పాండాలు ఉన్నాయి. 'పాన్ పాన్' అనే పాండా అన్నింటికన్నా వయసులో పెద్దది. దాని వయసు 33 సంవత్సరాలు. పాండాల కోసం ఈ ఆసుపత్రి చేసిన కృషి వల్లే పాండాల సంఖ్య 17 శాతానికి పెరిగింది.

- పాండాల కోసం క్యారెట్లు, పాలు, కార్న్ బ్రెడ్ వంటి ఆహారపదార్థాల్ని అందిస్తారు.
- మనుషులతో ఎలా ప్రవర్తించాలో పాండాలకు చక్కగా నేర్పుతారు.
- అడవుల్లో ఒంటిరిగా సంచరించే పాండాలను, ప్రకృతి వైపరీత్యాల వల్ల కష్టాల్లో పడిన పాండాలను ఆసుపత్రికి తీసుకువచ్చి వాటిని సంరక్షిస్తారు.
- పాండాలకి ఇష్టమైన ఆహారం వెదురు చెట్లని తెలుసు కదా. పాండాల ఆహారం కోసమే ఆసుపత్రి యజమాన్యం వేల వెదురు చెట్లను పెంచుతుంది. పాండాలు హాయిగా అందులో విహరిస్తాయి. చక్కగా ఆడుకుంటాయి.



మీకు తెలుసా

- పాండా బరువు 100 నుంచి 120 కేజీల మధ్యలో ఉంటుంది.
- వీటి సగటు వయస్సు 20 సంవత్సరాలు.
- ఇప్పటి వరకూ 'బసి' అనే పాండా గరిష్ఠంగా 37 సంవత్సరాలు జీవించింది.
- పాండాలు తమ పిల్లలకి పాలిచ్చి పెంచుతాయి.
- ప్రపంచ వ్యాప్తంగా 1,864 పాండాలు మాత్రమే ఉన్నాయి.

పదాలు కనుక్కోండి

F	I	E	L	K	C	U	S	Y	E	N	O	H
N	P	B	C	A	G	Z	Q	T	T	P	F	Y
G	B	N	L	R	Z	I	Q	D	A	I	S	Y
P	O	I	F	G	O	Y	T	E	L	O	I	V
R	L	G	D	I	H	C	R	O	L	J	B	Q
H	E	A	E	L	Q	B	U	G	X	I	B	X
H	Y	W	V	R	O	V	Q	S	Q	Y	L	I
Q	S	F	O	E	A	G	M	P	F	S	Y	Y
U	L	U	S	L	N	N	I	R	Q	N	X	A
M	R	Q	W	X	F	D	I	R	O	A	C	S
L	T	U	L	I	P	N	E	U	A	P	E	T
C	K	V	C	E	X	S	U	R	M	M	X	E
D	A	F	F	O	D	I	L	S	D	M	S	R

ASTER, CROCUS, DAFFODIL, DAISY, GERANIUM, HONEYSUCKLE, LAVENDER, LILAC, LILY, MARIGOLD, ORCHID, PANSY, SUNFLOWER, TULIP, VIOLET

దారి కనుక్కోండి



మీకు తెలుసా?



మీరు చంద్రుడి పైకి వెళితే.. మీరు మీ బరువులో 16.5 శాతమే ఉంటారు.

టంగ్ ట్విస్టర్స్

1. It's not the cough that carries you off,it's the coffin they carry you off in!
2. I wish you were a fish in my dish
3. Dust is a disk's worst enemy.
4. She said she should sit. , She said she should sit.

చెప్పగలరా?

మందులో ఉన్నా
కానీ మందులో లేను
దాతలో ఉన్నా
కానీ పీతలో లేను
రంగులో ఉన్నా
కానీ చెంగులో లేను
అయితే ఇంతకీ నేనెవర్నో చెప్పగలరా?

జంతర్‌మంతర్

1. స్యభవిత్తు ▸ ....
2. మాణంరాయ ▸ ....
3. వృఅభిద్ధి ▸ ....
4. సంవరంత్స ▸ ....

నవ్వుల్ నవ్వుల్

టీచర్ : కోడి మాంసాహారా? శాకాహారా?
బిట్టు : మాంసాహారికి ఆహారం టీచర్!
టీచర్ : !!!!!!!!


జవాబులు

చెప్పగలరా? : మందారం

జంతర్‌మంతర్ : 1. భవిష్యత్తు 2. రామాయణం 3. అభివృద్ధి 4. సంవత్సరం

జంబ్లింగ్ వర్డ్స్ : 1. MILK 2. DUTY 3. SALT 4 ROCK

బొమ్మ గీయండి



రంగులు వేయండి





● నాకూ బాధగానే ఉంది..

నిర్వాసితుల బాధ నాకు తెలుసు. నాకూ బాధగానే ఉంది. భూములు కోల్పోతే ఎంత ఇబ్బంది ఉంటదో నాకు తెలుసు. మీ భూములు ఇస్తేనే మంచిప్ప రిజర్వాయర్ అవుతది. 120 గ్రామాలకు నీళ్లు వస్తయి. రెండు పంటలు పండుతాయి. మీకు మంచి పరిహారం ఇప్పిస్తాం. **- బాజిరెడ్డి గోవర్ధన్ రూరల్ ఎమ్మెల్యే**



ఎస్సారెస్పీకి భూములు ఇచ్చినం..

జిల్లాలో కట్టిన ఎస్సారెస్పీకి కూడా భూములు ఇచ్చినం. అప్పుడు 18 గ్రామాలు ప్రాజెక్టు కింద పోయాయి. వారందరికీ పరిహారం అందించాం. కాళేశ్వరం పథకంతో జిల్లా సశ్యశామలం అవుతుంది. రైతుల బాధలు మాకు తెలుసు. మీకు నష్టం జరగకుండా మంచి పరిహారం వచ్చే విధంగా చూస్తం. **- ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి, ఆర్మూర్**



రైతు బిడ్డగా కష్టాలు తెలుసు..

నేనూ రైతు బిడ్డనే. భూమిపోతే ఎంత ఇబ్బంది ఉంటదో నాకు తెలుసు. కొత్తగా రాష్ట్రం ఏర్పడింది. మనం కొట్లాడింది నీళ్ల కోసం. సీఎం కేసీఆర్ ఆ నీళ్లను అందించేందుకే కాళేశ్వరం పథకం చేపట్టారు. మీకు పూర్తిస్థాయిలో న్యాయం జరిగే విధంగా చూస్తాం. ఇబ్బందులు రాకుండా వెంట ఉంటాం. **- గణేష్‌గుప్తా, అర్బన్ ఎమ్మెల్యే**



కాళేశ్వరంతో పూర్వ వైభవం..

నిజామాబాద్‌కు అన్నపూర్ణగా పేరుంది. కానీ పదేళ్ల నుంచి నీళ్లులేవు. ఉపాధి లేదు. పూర్వవైభవం తీసుకువచ్చేందుకే కాళే శ్వర పథకం చేపట్టారు. రైతులంతా సహకరిస్తేనే ప్రాజెక్టు త్వరగా నిర్మాణం అవుతుంది. భూ నిర్వాసితులకు న్యాయం జరిగేలా చూస్తాం. రైతులకు ఎల్లప్పుడు అండగా ఉంటాం. **- ఎమ్మెల్సీ రాజేశ్వర్**

ప్రాజెక్టుతోనే భవిష్యత్తు..



కాళేశ్వర పథకం ద్వారానే జిల్లాకు భవిష్యత్తు ఉంది. జిల్లాకు నీళ్లు వస్తాయి. రెండు పంటలు పండుతాయి. రైతు లందరూ ప్రాజెక్టులకు మద్దతు ఇవ్వాలి. నిర్వాసితులను పూర్తిస్థాయిలో ప్రభుత్వం ఆదుకుంటుంది. మంచి పరిహారం వచ్చే విధంగా చూస్తుంది. రైతులు ప్రాజెక్టుకు సహకరించాలి.

- ఎమ్మెల్సీ వీ.జీ.గౌడ్

రిజర్వాయరే అవసరం లేదు..



గతంలో ఇచ్చిన ప్లాన్ ప్రకారమే కొండెం చెరువును వినియోగించుకోవాలి. ఈ రిజర్వాయర్ చేపట్టడం వల్ల మా భూములన్నీ పోతున్నాయ్. అప్పుడు ఇదే ఇంజనీర్లు ప్లాన్ ఇచ్చారు. ఈ రిజర్వాయర్ చేపట్టడం వల్ల ఆయకట్టు పెరిగింది కూడా ఏమీ లేదు. మరి ఎందుకు చేపడుతున్నారు. రైతులంతా ఆందోళనలో ఉన్నారు. దీనివల్ల ఉపయోగం ఏమిటి? భూములు కోల్పోయి రైతులు ఎక్కడికి పోవాలి. రైతులకు పరిహారం ఇతర విషయాలన్నీ అవగాహన చేసి మంచి నష్ట పరిహారాన్ని అందిస్తే తప్ప కదిలే పరిస్థితి లేదు.

- యాదగిరి, ఎంపీపీ

గ్రామంతోనే ఉపాధి..



మా గ్రామంతోనే మాకు ఉపాధి ఉంది. అంతో ఇంతో కష్టపడి భూమిని కొనుక్కున్నాం. ఇప్పటికీ కష్టపడుతున్నాం. భూములు తీసుకుంటున్నరు. ఇళ్లు వదిలిపెట్టమంటున్నరు. లక్షల విలువ చేసే భూములను ఇడిసిపెట్టి ఎక్కడికి పోవాలి. మా ఊరు సుట్టూ గుట్టలున్నాయి. వర్షాలు పడితే పంటలు పండుతున్నాయి. ఇప్పుడు అన్నీ బంజేసి ఏ ఊరికి వెళ్లి బతకాలి. మాకు ప్రభుత్వం న్యాయం చేయాలి. న్యాయం చేస్తేనే భూములు ఇచ్చేది. తగిన నష్ట పరిహారం అందించాలి. భూములు చూయించాలి. అప్పుడే భూములు ఇచ్చేందుకు రైతులు సమ్మతి తెలిపే అవకాశం ఉంటుంది.

- అజీమ్, మంచిప్ప

మాకు న్యాయం చేస్తేనే..

- బలవంతంగా తీసుకుంటే ఒప్పుకోం
- మంచిప్ప రిజర్వాయర్‌పై పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణలో నిర్వాసితుల డిమాండ్

భూములు ఇస్తాం

Asian కూకట్‌పల్లి - 1.40,7.40
Asian అత్తాపూర్ ఎ/సి - 1.40,7.20
Asian Radhika కాప్రా ఎ/సి - 4.40,10.40
Asian ఉప్పల్ - 10.50,4.30,10.30
Cine Planet కోంపల్లి - 1.25,4.15,10.15
Miraj - దిల్‌సుఖ్‌నగర్ 10.45,5.15
T ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్ 11.15,6.15
BVK Multiplex ఎ/సి - 2.00,4.40,7.30
Asian హన్మకొండ - 1.40,7.40
Geetha Asian నిజామాబాద్ - 1.30,10.20
SVC కరీంనగర్ - 6.15,9.15
వరంగల్ - 12.40,3.45,9.20

లక్ష్మీకళ ఎ/సి - మూసాపేట 11.15,2.45,6.15,9.45
టివోలి ఎక్స్‌ట్రీమ్ - సికింద్రాబాద్ 2.00,4.50,7.40
సినీటౌన్ మల్టీప్లెక్స్ ఎ/సి - మియాపూర్ 2.15,9.45
గంగ మల్టీప్లెక్స్ ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 2.15PM
షెహన్ షా 70 ఎ/సి - హెచ్ఎంటి చింతల్ 2.30,9.30
రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 11.152.15,6.15,9.15
శ్రీలత - రామచంద్రాపురం 11.15,2.15,6.15,9.15
శ్రీనివాస 70 ఎ/సి - ఉప్పల్ 11.00,2.00,6.00,9.00
స్వప్న 35 ఎంఎం ఎ/సి - కాటేదాన్ 11.15,2.15,6.00
జగదాంబ ఎ/సి - ఘట్‌కేసర్ 11.00,2.00,6.00,9.00
కృష్ణ సినిమా - అలియాబాద్ 11.00,2.00,6.00,9.00
సెలక్ట్ ఎ/సి - మచ్చబొల్లారం 12.00,3.00,7.00,10.00
జ్యోతి ఎ/సి - ఐడిఎ బొల్లారం 11.00,2.00,6.00,9.00
శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట 11.00,2.00,6.00,9.00
విమల్ ఎ/సి - బాలానగర్ 11.00,2.00,6.00,9.00
శ్రీదేవి ఎ/సి - చిలకలగూడ 11.15,2.15,6.15,9.15
లక్ష్మీ కళామందిర్ ఎ/సి - అల్వాల్ 11.30,2.30,6.30,9.30
కృష్ణ సినిమా - నాగారం 11.00,2.00,6.00,9.00
ముకుంద్ ఎ/సి - మేడ్చల్ 11.00,2.00,6.00,9.00

'ఆర్టీసీ కార్మికులను వేధిస్తే ఆమరణ దీక్షకు దిగుతాం'

బాన్సువాడ: బాన్సువాడ ఆర్టీసీ డిపో కార్మికులపై అధికారులు వేధింపులకు గురి చేస్తున్నారని వెంటనే వేధింపులను మానుకోకపోతే ఆమరణ దీక్షకు దిగుతామని బాన్సువాడ డిపో సెక్రెటరీ గిరిధర్ హెచ్చరించారు. బాన్సువాడ ఆర్టీసీ డిపోలోని టీఎంయూ, ఈయూ, ఎస్‌డబ్ల్యూఎఫ్, ఎంఎంయూలు కార్మిక సంఘాల జేఏసీగా ఏర్పడి ఐదురోజుల పాటు డిపో ఎదుట ధర్నా కార్యక్రమాలను చేపడుతున్నారు. నిజామాబాద్ జిల్లాకు నడిచే ఎక్స్‌ప్రెస్ సర్వీసులకు డ్రైవర్‌లతో పాటు కండాక్టర్‌లకు ఓటీడ్యూటీ వేయడంతో పనిభారం పెంచడం జరుగుతుందని, దీంతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. వెంటనే ఓటీ డ్యూటీలను రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

ఇంటర్వ్యూ

హరితహారం లక్ష్యాన్ని పూర్తి చేశాం



హలీం అక్మల్,
ఉపాధిహామీ ఇంజనీరింగ్ కన్సల్టెంట్

ఆంధ్రజ్యోతి: హరితహారం లక్ష్యాన్ని పూర్తి చేశారా ?

ఈసీ: ఇచ్చిన లక్ష్యాన్ని పూర్తి చేశాం. బీర్కూర్, నసురుల్లాబాదు మండలాల పరిధిలో 6.80లక్షల మొక్కలు నాటించాం.

ఆంధ్రజ్యోతి: పలు గ్రామాల్లో మొక్కలు నాటకుండా నిర్లక్ష్యంగా వదిలేశారు. ఆ మొక్కలను తిరిగి నాటుతారా? లేక అలాగే వదిలేస్తారా ?

ఈసీ: గ్రామాల్లో నాటకుండా వదిలేసిన 5వేల మొక్కలను సేకరించాం. వాటిని నాటిస్తున్నాం.

ఆంధ్రజ్యోతి: ప్రస్తుతం బీర్కూర్, నసురుల్లాబాదు మండలాల్లో ఉపాధి హామీ పనుల్లో భాగంగా ఏ ఏ పనులు చేపడుతున్నారు?

ఈసీ: నాటిన మొక్కల చుట్టూ కంచెలు ఏర్పాటు చేయిస్తున్నాం. పాఠశాలలో మరుగుదొడ్లు, పాఠశాలలో వంటశాలల నిర్మాణ పనులు చేపడుతున్నాం.

ఆంధ్రజ్యోతి: రెండు మండలాల్లో కలిపి మరుగుదొడ్లు లేని ఎన్ని ఇళ్లను గుర్తించారు? ఇప్పటి వరకు ఎన్ని పూర్తిచేశారు?

ఈసీ: రెండు మండలాల్లో 7,264 మరుగుదొడ్లు లేని ఇళ్లను గుర్తించాం. మొదటి విడతలో 4,006 మరుగుదొడ్లు నిర్మించాం. రెండో విడత నిర్మాణాలు కొనసాగుతున్నాయి.

లెన్స్ స్టోరీ

మరుగుదొడ్లకు మరమ్మతులు చేయరూ..



మండలంలోని బైరాపూర్ గ్రామంలోని ప్రభుత్వప్రాథమికోన్నత పాఠశాలలో వేలాది రూపాయలు వెచ్చించి నిర్మించిన మరుగుదొడ్లు ప్రస్తుతం శిథిలావస్థకు చేరుకుని నిరుపయోగంగా మారాయి. దీంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు వెంటనే స్పందించి మరుగుదొడ్లకు మరమ్మతులు చేయించాలని విద్యార్థులు కోరుతున్నారు.

- బీర్కూర్

అడ్డగోలుగా కల్వర్టుల నిర్మాణాలు

• మీటరు వ్యాసమున్న సిమెంట్ పైపులను వినియోగిస్తున్న కాంట్రాక్టర్ • భారీ వాహనాలు తిరిగితే కుంగిపోవడం ఖాయం • పట్టించుకోని అధికారులు



అడ్డగోలుగా నిర్మిస్తున్న కల్వర్టు ఇలా..

జర దేఖో!!



రోడ్డు పక్కన ఉంచిన పైపులు

బీర్కూర్: నసురుల్లాబాదు ఎక్స్‌రోడ్డు నుంచి బీర్కూర్ వరకు గల ప్రధాన రహదారి విస్తరణ కోసం రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డి కొన్ని రోజుల క్రితం రూ.10 కోట్ల నిధులను మంజూరు చేయించారు. నిధులు మంజూరై సంవత్సరం గడుస్తున్నా పనులు మాత్రం పూర్తిస్థాయిలో ప్రారంభం కాలేదు. సదరు కాంట్రాక్టరు నసురుల్లాబాదు ఎక్స్‌రోడ్డు నుంచి బీర్కూర్ వరకు రోడ్డు విస్తరణలో భాగంగా 13 కల్వర్టుల నిర్మాణాలు చేపడుతున్నాడు. ఈ కల్వర్టు పనులు అడ్డగోలుగా సాగుతున్నాయి. రోడ్డు కింది భాగం నుంచి వర్షపు నీరు వెళ్లేందుకు వీలుగా ఈ కల్వర్టులను నిర్మిస్తున్నారు. కల్వర్టుల నిర్మాణానికి మీటరు వ్యాసం గల సిమెంట్ పైపులను తీసుకొచ్చారు. ఒక్కో కల్వర్టుకు రెండేసి పైపులను ఏర్పాటు చేసి, కల్వర్టును నిర్మిస్తున్నారు. సదరు కాంట్రాక్టరు రోడ్డును తవ్వించి కింది భాగాన సిమెంటు, కంకర, ఇసుక వేసి పై నుంచి పైపులను ఏర్పాటు చేస్తున్నారు. పైపులకు ఇరువైపులా మట్టితో పూడ్చేస్తున్నారు. రోడ్డు మధ్యలో రెండు పైపుల జాయింట్‌ను సిమెంట్‌తో చేయాల్సి ఉండగా అలాగే బిగించి పై నుంచి మొరాన్ని వేసి రెండు వైపుల పూల్‌లను నిర్మించి వదిలేస్తున్నారు. దీంతో భవిష్యత్తులో భారీ వాహనాలు పైపులపై నుంచి వెళ్తే పగిలిపోయే అవకాశం ఉందని, పైపులు కూడా కుంగిపోతాయని పలువురు పేర్కొంటున్నారు. నిధులు మంజూరైన సంవత్సరం తర్వాత రోడ్డు విస్తరణ పనులు ప్రారంభమైనప్పటికీ పనులు మాత్రం అడ్డగోలుగా చేపడుతున్నారని పలువురు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇంత అడ్డగోలుగా పనులు చేపడుతున్నా సంబంధిత ఆర్‌అండ్‌బీ అధికారులు ఇటువైపు కన్నెత్తి చూడకపోవడం పలు విమర్శలకు తావిస్తోంది. మరో వైపు నసురుల్లాబాదు నుంచి బీర్కూర్ వరకు ఉన్న ప్రధాన రహదారి పూర్తిగా మోకాలి లోతు గుంతలు ఏర్పడి అధ్వానంగా మారింది. కనీసం ఆర్‌అండ్‌బీ అధికారులు తాత్కలిక మరమ్మతులు కూడా చేపట్టకపోవడంతో ప్రయాణికులు ప్రమాదాల బారిన పడుతున్నారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డి నియోజకవర్గ అభివృద్ధికి ఒకవైపు కృషి చేస్తుంటే కాంట్రాక్టర్లు మాత్రం అడ్డగోలుగా పనులు చేపట్టి ప్రజాధనాన్ని లూటీ చేస్తున్నారని మండల ప్రజలు మండిపడుతున్నారు. ఇప్పటికైనా ఆర్‌అండ్‌బీ అధికారులు స్పందించి కల్వర్టుల నిర్మాణ పనులను పర్యవేక్షించి సక్రమంగా నిర్మాణాలు జరిగేలా చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

ఖిలాఫత్ దివాస్ గోడప్రతుల ఆవిష్కరణ



ఖిలాఫత్ దివాస్ గోడప్రతులు ఆవిష్కరిస్తున్న దృశ్యం

బాన్సువాడ: కాంట్రీబ్యూషన్ పెన్షన్ స్కీంను రద్దు చేసి పాత పెన్ష్న్ విధానాన్ని ప్రభుత్వం పునరుద్ధరించాలని 1న ఉద్యోగులంతా సామూహిక సెలవులు పెట్టి ఖిలాఫత్ దివాస్ కార్యక్రమంలో పాల్గొననున్న సందర్భంగా ఖిలాఫత్ దివాస్‌గోడ ప్రతులను మంగళవారం పట్టణంలోని ఎంఈవో కార్యాలయం ఆవరణలో టీఎస్‌సీపీఎస్‌ఈఏ మండల అధ్యక్షుడు ప్రవీణ్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో నాగేశ్వర్‌రావు, మండల ఉపాధ్యక్షుడు నీలం కుమారస్వామి, పీఆర్టీయూ జిల్లా అధ్యక్షులు కుశాల్, తాపస్ తదితరులు పాల్గొన్నారు.

మట్టి వినాయక ప్రతిమలను తయారు చేసిన విద్యార్థులు

బాన్సువాడ: పట్టణంలోని ఆక్స్‌ఫర్డ్ పాఠశాలలో మంగళవారం వినాయక చవితి పండుగను పురస్కరించుకుని విద్యార్థులు మట్టి వినాయక ప్రతిమలను తయారు చేశారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు లావణ్యానరేష్ మాట్లాడుతూ ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్‌తో నీరు కలుషితం అవుతుందని ఆమె విద్యార్థులకు అవగాహన కల్పించారు. మట్టితో వినాయకుల ప్రతిమలను తయారు చేసి పూజిస్తే మోక్షం లభిస్తుందన్నారు. ప్రతీ ఒక్కరు మట్టి వినాయకులను పూజించి పర్యావరణాన్ని పరిరక్షించాలన్నారు.



మట్టి వినాయకులను తయారు చేస్తున్న విద్యార్థులు

రోడ్ల మరమ్మతు పనుల పరిశీలన



రోడ్డు మరమ్మతు పనులను పరిశీలిస్తున్న మంత్రి పీఏ

బాన్సువాడ: పట్టణంలోని ప్రధాన రహదారులు గుంతల మయంగా మారడంతో ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారు. ఈ విషయాన్ని తెలుసుకున్న రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తన పీఏ భగవాన్‌రెడ్డికి రోడ్డు మరమ్మతు పనులను పూర్తిచేసి ప్రయాణికులకు ఇబ్బందులు కలగకుండా చూడాలని ఆదేశించారు. దీంతో ఆర్‌అండ్‌బి డీఈ విఠలయ్య టీఆర్ఎస్ నాయకులతో కలిసి రోడ్డు మరమ్మతు పనులను చేపట్టారు. గుంతల మయంగా ఉన్న రోడ్లను చదును చేసి కంకర, ఇసుక వేసి గుంతలు లేకుండా మరమ్మతులు చేయించారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకులు అంజిరెడ్డి, దాసరి శ్రీను, బాబా, మల్లారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

గోవులను సంరక్షించాలి

❖ డీఎస్పీకి విన్నవించిన ధర్మ రక్షసంఘాలు



డీఎస్పీకి వినతిపత్రం అందజేస్తున్న ధర్మ రక్షక సంఘాల సభ్యులు

బాన్సువాడ: గోవులను సంరక్షించాలని కోరుతూ మంగళవారం పట్టణంలోని ధర్మరక్షసంఘాల ఆధ్వర్యంలో డీఎస్పీ నర్సింహారావుకు, ఆర్డీవో కార్యాలయంలోని డీఏవో వెంకట్‌రావులకు వినతిపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గోవులను అక్రమ రవాణ చేస్తూ వధశాలకు విక్రయించడం జరుగుతుందని, బక్రీద్ పేరుతో సెప్టెంబరు 2, 3, 4వ తేదీల్లో గోవులను హత్య చేస్తారని, వాటిని వెంటనే నిలుపుదల చేయాలని వారు కోరారు. మూడు వారాలకు ముందు గో మాతల క్రయవిక్రయాలను నిలిపివేయాలని, చెక్‌పోస్టులను ఏర్పాటు చేసి అక్రమ రవాణాను నిలిపివేయాలని వారు కోరారు. వెంటనే స్పందించిన డీఎస్పీ చెక్‌పోస్టులను ఏర్పాటు చేసి గోవుల రవాణాను అరికడతామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ధర్మరక్షసంఘాల సభ్యులు రాంరెడ్డి, అర్షపల్లి సాయిరెడ్డి, వేదప్రకాశ్, శివకుమార్, అంబిల్‌పూర్‌రాజు, రఘువీర్, రాజుసింగ్, రామస్వామి, భూమిరెడ్డి, మోహన్‌రెడ్డి, అశ్విన్ తదితరులు పాల్గొన్నారు.

'గణేష్ మండపాలకు అనుమతులు తప్పనిసరి'

బిచ్కుంద: మండల కేంద్రంతో పాటు మండలంలోని గ్రామాలలో ఏర్పాటు చేసే గణేష్ మండపాలకు పోలీసుల అనముతులు తప్పనిసరిగా తీసుకోవాలని ఎస్సై నాగరాజు అన్నారు. మంగళవారం బిచ్కుంద పోలీస్‌స్టేషన్ ఆవరణలో గణేష్ మండపాల నిర్వాహకులకు పోలీసులు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎస్సై నాగరాజు మాట్లాడుతూ గణేష్ ఉత్సవాలను శాంతియుత వాతావరణంలో నిర్వహించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపెద్దలు సర్పంచులు, ఎంపీటీసీలు, గణేష్ మండపాల నిర్వాహకులు, అధికారులు పాల్గొన్నారు.

ఇంటర్వ్యూ

ప్రజా సమస్యలను వెంటనే పరిష్కరిస్తున్నాం



ప్రమోద్‌కుమార్, నయాబ్ తహసీల్దార్

ఆంధ్రజ్యోతి: రెవెన్యూపరమైన సమస్యలను పరిష్కరిస్తున్నారా?

నయాబ్ తహసీల్దార్: రెవెన్యూ శాఖా పరిధిలో ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నాం.

ఆంధ్రజ్యోతి: రేషన్‌బియ్యాన్ని మహారాష్ట్రకు అక్రమంగా తరలిస్తున్నట్లు డీలర్లపై ఆరోపణలు వస్తున్నాయి?

నయాబ్ తహసీల్దార్: ఏ గ్రామంలోనైనా రేషన్ డీలర్ బియ్యం ఇవ్వకపోతే నేరుగా ఫిర్యాదు చేయండి చర్యలు తీసుకంటాం.

ఆంధ్రజ్యోతి: బతుకమ్మ చీరలను మహిళలకు ఎప్పుడు పంపిణీ చేస్తారు ?

నయాబ్ తహసీల్దార్: వచ్చే నెల 20 నుంచి మహిళలకు ఆయా గ్రామాల్లో బతుకమ్మ చీరలను అందజేయడానికి ప్రణాళిక సిద్ధం చేస్తున్నాం.

అంగన్‌వాడీ కేంద్రాలకు సన్నబియ్యం సరఫరా అయ్యేనా?

- దొడ్డుబియ్యం తినలేక అవస్థలు పడుతున్న చిన్నారులు
- ఆసక్తి చూపని బాలింతలు, గర్భిణులు

మద్నూర్: గర్భిణులు, బాలింతలకు పౌష్టికాహారం అందించాలని ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాల్లో ఆరోగ్య లక్ష్మీ పథకం అమలు చేస్తోంది. ప్రతీ రోజు గర్భిణులు, బాలింతలకు, చిన్నారులకు అంగన్‌వాడీ సేవలతో పాటు మెనూ ప్రకారం మధాహ్న భోజనం పెడతారు. ఇంత వరకు బాగానే ఉంది. కానీ అంగన్‌వాడీ కేంద్రాలకు సన్నబియ్యం సరఫరా చేయకపోవడంతో దొడ్డు బియ్యంతోనే వంట చేస్తున్నారు. దొడ్డు బియ్యం అన్నం తినలేక గర్భిణులు, బాలింతలు, చిన్నారులు అవస్థలు పడుతున్నారు. దీంతో అంగన్‌వాడీ కేంద్రాలలో హాజరు శాతం తగ్గుతోంది. ఇదే అదునుగా అంగన్‌వాడీలు తమ వద్ద మిగిలిన దొడ్డు బియ్యాన్ని అక్రమ మార్గాలో తరలిస్తున్నట్లు సమాచారం. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ఏప్రిల్ నుంచి అంగన్‌వాడీ కేంద్రాలకు సన్నబియ్యం సరఫరా చేస్తామని ప్రకటించారు. కానీ నేటి వరకు అవి గతే లేదు. దీంతో నిర్వాహకులు దొడ్డు బియ్యంతోనే వంటలు చేస్తున్నారు. మద్నూర్ ఐసీడీఎస్ మండల పరిధిలో 64 అంగన్‌వాడీ కేంద్రాలున్నాయి. ఈ కేంద్రాలలో 3 నుంచి 6సంవత్సరాల లోపు చిన్నారులు 1,291మందికి, మూడు సంవత్సరాల లోపు 2,231 మందికి, గర్భిణులు 524 మందికి, 441 బాలింతలకు బలవర్ధక పోషకాహారం అందించేందుకు ఆరోగ్యలక్ష్మి పథకంలో భాగంగా రోజు మెనూ ప్రకారం ఒక పూట గుడ్డుతో మధ్యాహ్న భోజనం పెడతారు. దొడ్డు బియ్యం అన్నం కావడంతో వారు తినలేక పోతున్నారు. రోజు, రోజుకూ అంగన్‌వాడీ కేంద్రాల్లో వారి హాజరుశాతం తగ్గిపోతుంది. దీంతో బాలింతలు, గర్భిణులకు పూర్తిస్థాయిలో పోషక విలువలు అందడం లేదు. ప్రభుత్వ నిబంధనల మేరకు గర్భిణులు, బాలింతలకు 150గ్రాముల బియ్యం, 30గ్రా పప్పు, 16గ్రాముల నూనె ఉడకబెట్టిన గుడ్డు, 50గ్రాముల ఆకుకూర, లేక కూరగాయలు, 200 మిల్లీలీటర్ల పాలు ఇవ్వాల్సి ఉంటుంది. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి అంగన్‌వాడీ కేంద్రాలకు సన్న బియ్యం సరఫరా చేయాలని గర్భిణులు, బాలింతలు కోరుతున్నారు.



మద్నూర్ అంగన్‌వాడీ కేంద్రంలో కానరాని బాలింతలు, గర్భిణులు

తినలేకపోతున్నాం : లక్ష్మీ, మద్నూర్

దొడ్డు బియ్యం అన్నం తినలేకపోతున్నాం. కడుపులో నొప్పి వస్తుంది. ప్రభుత్వం సన్న బియ్యం సరఫరా చేస్తానంది. మరి రోజు దొడ్డు బియ్యం అన్నమే పెడుతున్నారు. దీంతో అంగన్‌వాడీ కేంద్రాలకు వెళ్లడం లేదు. అప్పుడప్పుడు వెళ్తున్నాం.

దొడ్డు అన్నం మింగుడుపడడం లేదు : సాయవ్వ, మద్నూర్

అంగన్‌వాడీ కేంద్రంలో దొడ్డు బియ్యం అన్నం పెడుతున్నారు. సన్న బియ్యం ప్రభుత్వం పంపిస్తలేదు. పౌష్టికాహారమంటూ దొడ్డు బియ్యం తినిపిస్తున్నారు. ఇదేమీ పౌష్టికాహారం మాకు తినలాంటే ఇబ్బందిగా ఉంది.

బిజ్జల్‌వాడిలో అన్నబాహుసాఠె జయంతి వేడుకలు



అన్నబాహుసాఠె జెండాను ఆవిష్కరిస్తున్న దృశ్యం

జుక్కల్: మండలంలోని బిజ్జల్ వాడి గ్రామంలో మంగళవారం అన్నబాహుసాఠె జయంతి వేడుకలను నిర్వహించారు. అన్నబాహుసాఠె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం అన్నబాహుసాఠె జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ పడంపల్లి రాజు పటేల్, సర్పంచ్ రాజప్ప, యువకులు పాల్గొన్నారు.

నిలిచిపోయిన రాకపోకలు

జుక్కల్: రెండు రోజుల క్రితం కురిసిన వర్షానికి జుక్కల్ మండలంలోని పెద్ద ఎడ్గి వద్ద ఉన్న లో లెవల్ వంతెన తెగిపోయింది. దీంతో వాహానల రాకపోకలు స్తంబించాయి. ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. జుక్కల్ నుంచి మద్నూర్, దెగ్లూర్ వెళ్లే ప్రయాణికులు చుట్టూ తిరిగి ప్రయాణం చేయాల్సి వస్తుందని వాపోతున్నారు. . జుక్కల్ నుంచి చిన్న ఏడ్గి, నాగుల్‌గాం, పండంపల్లి మీదుగా బస్సులు, ఆటోలు నడుస్తున్నాయి.

లెన్స్ స్టోరీ

రోడ్డుపై గుంత.. తప్పని చింత!



జుక్కల్ రోడ్డుపై గుంతలు ఇలా..

మండల కేంద్రం మీదుగా వెళ్లే తడ్గూర్ రహదారిపై గుంతలు పడి ప్రమాదకరంగా మారింది. నిత్యం వందలాది వాహనాలు వెళ్లే ఈ రోడ్డుపై కల్వర్టు వద్ద రెండు గుంతలు పడడంతో రాత్రివేళ ద్విచక్ర వాహనదారులు గుంతల్లో పడి ప్రమాదానికి గురవుతున్నారు. ఈ రహదారి గుండా మహారాష్ట్రకు, జుక్కల్, మద్నూర్ మండలాల్లోని 10 గ్రామాలకు నిత్యం ద్విచక్ర వాహనదారులు వందలాదిగా ప్రయాణిస్తుంటారు. రాత్రివేళ ఈ గుంతలు కనిపించకపోవడంతో పలువురు వాహనదారులు గుంతల్లో పడి ప్రమాదాలు జరిగిన సంఘటనలూ ఉన్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి రోడ్డుపై ఉన్న గుంతలను పూడ్చాలని ప్రయాణికులు కోరుతున్నారు.

- మద్నూర్

'రైతు సమగ్ర సర్వేకు సహకరించాలి'

పిట్లం: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన రైతు సమగ్ర సర్వేకు రైతులు సహకరించాలని ఏడీఏ ఆంజనేయులు అన్నారు. ఆయన మంగళవారం వ్యవసాయశాఖ కార్యాలయంలో మాట్లాడుతూ గ్రామాలలో ఏఈవోల ద్వారా నిర్వహిస్తున్న రైతు సమగ్ర సర్వే వివరాల సేకరణలో రైతులు వారి వారి భూమి వివరాలు పూర్తిస్థాయిలో అందించాలని పేర్కొన్నారు. పిట్లం మందలంలో 10,450 మంది రైతులు ఉండగా నేటి వరకు 4,500మంది రైతులు వివరాలు సేకరణ చేయడం జరిగిందని వెంటనే 100శాతం సర్వే పూర్తి చేయాలని ఏఈవో లకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏఈ కిషన్, ఏఈవోలు వీణ, లావన్య, ప్రదీప్, సురేష్‌లున్నారు.

యువకులకు సోషల్ మీడియాపై వర్క్‌షాప్

మద్నూర్: గ్రామీణ ప్రాంతాలకు ప్రభుత్వ పథకాలను ప్రచారం చేయడానికి సోషల్ మీడియాలో ఎంతో ఉపయోగపడుతుందని రాష్ట్ర బీజేపీ ఐటీసెల్ అధ్యక్షుడు వెంకటరమణ అన్నారు. మద్నూర్ మండల కేంద్రంలో బీజేపీవైఎం ఆధ్వర్యంలో నిర్వహించిన సోషల్ మీడియా వర్క్‌షాప్ అవగాహన కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడారు. రానున్న ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల వద్దకు తీసుకెళ్లడానికి సోషల్ మీడియాను వాడుకోవాలని, ప్రజాసమస్యలను సోషల్ మీడియాలో పెట్టడం వల్ల ప్రభుత్వాలు స్పందిస్తాయన్నారు. 119 నియోజకవర్గాల్లో సోషల్ మీడియా వర్క్‌షాపులు పెట్టి యువకులకు సోషల్ మీడియాపై బీజేవైయం అవగాహన కల్పిస్తుందని అన్నారు.

ఏడో రోజుకు చేరిన తపాలా సేవకుల సమ్మె



జుక్కల్‌లో నిరసన తెలుపుతున్న తపాల సేవకులు



బాన్సువాడలో..

జుక్కల్: తమ న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం చేపట్టిన తపాలాసేవకుల సమ్మె 7వ రోజుకు చేరుకుంది. జుక్కల్ మండల కేంద్రంలోని తపాల కార్యాలయ సిబ్బంది మంగళవారం మోకాలిపై నిలబడి వినూత్న నిరసన తెలిపి సమ్మె కొనసాగించారు. ఏఐజీవోఎస్ సూచించిన సవరణలతో సహా జీడీఎస్ పే కమిటీ రిపోర్టును వెంటనే అమలు చేయాలని, టార్గెట్ పేరుతో ఇబ్బందులు పెట్టద్దన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, రాజేందర్ , సుమన్, వీరేంధర్, భీంరావ్, విశ్వనాథ్, రవి, నారాయణ, గోపాల్, బాబు, పాండురంగ తదితరులు పాల్గొన్నారు.

బాన్సువాడలో..

బాన్సువాడ: ఆలిండియా గ్రామీణ డాక్ సేవక్ సిబ్బంది సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ పట్టణంలోని పోస్టాఫీసు ఆవరణలో చేపట్టిన డాక్‌సేవక్‌ల సమ్మె మంగళవారం 7వ రోజుకు చేరింది. 7వ రోజున ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు దుబాస్‌రాములు తమ మద్దతును తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోస్టల్ డిపార్టుమెంటులో పనిచేస్తున్న జీడీఎస్‌లకు ఉద్యోగ భద్రత కల్పించి 8 గంటల పనిని కల్పించాలన్నారు. సివిల్ సర్వెంట్ హోదా కల్పించాలని టార్గెట్‌ల పేరుతో వేదించవద్దని ఆయన అన్నారు. కేంద్రప్రభుత్వం వెంటనే స్పందించి డాక్ సేవక్ సిబ్బంది సమస్యలను పరిష్కరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సాయిలు, అభిలాష్, సాధక్, శ్రీనివాస్, గోవింద్‌రెడ్డి, సత్తార్, రాములు, గంగారం, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో టెంకాయలు, వాటర్ ప్యాకెట్ల పంపిణీ

పిట్లం: మండలంలోని రామలింగేశ్వర గుట్టపై మంగళవారం మండల జాగృతి మహిళా అధ్యక్షురాలు మంజుల భక్తులకు వాటర్ ప్యాకెట్‌లు, టెంకాయలను ఉచితంగా పంపిణీ చేశారు. రామలింగేశ్వర గుట్టపై మంగళవారం జాతర, శ్రావణమాసం ముగింపు ఉత్సవాల సందర్భంగా భక్తులకు వీటిని అందజేయడంజరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పిట్లం వైస్ ఎంపీపీ నర్సాగౌడ్, జాగృతి అధ్యక్షుడు మనోహర్, యూత్ అధ్యక్షులు రఘు, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

మూడేళ్ల క్రితం నవంబరు 29 ఏ వారమవుతుంది?

మెంటల్ ఎబిలిటీ

1. ఒక కోడ్ భాషలో PEACEను FEDIUగా రాశారు. అదే కోడ్‌లో FAITH ను ఎలా రాస్తారు?
ఎ) IVLEK బి) KLEVI
సి) EIKLK డి) ఏదీకాదు

2. ఒక కోడ్‌లో GENIUSను TVJOFHగా రాశారు. అదే కోడ్‌లో NATUREను ఎలా రాస్తారు?
ఎ) OBUSVF బి) FSVUBO
సి) UBOVFS డి) ఏదీకాదు

3. ఒక కోడ్‌లో GOODను 76గా రాశారు. అదే కోడ్‌లో HEARను ఎలా రాస్తారు?
ఎ) 67 బి) 58 సి) 49 డి) ఏదీకాదు

4. ఒక కోడ్‌లో STUDENTను FPWDRRRగా రాశారు. అదే కోడ్‌లో TEACHERను ఎలా రాస్తారు?
ఎ) XCUGISC బి) SCXCUGI
సి) IGUCSCX డి) ఏదీకాదు

(5 - 7) ఒక కోడ్ భాషలో
nic sac tic అంటే all are good
sac mic mec అంటే good luck people
tic mec rac అంటే all people nice
పై కోడ్ భాష ఆధారంగా కింది ప్రశ్నలకు సమాధానాలు తెలపండి.

5. sac నకు సరైన కోడ్?
ఎ) good బి) luck సి) are డి) ఏదీకాదు

6. rac నకు సరైన కోడ్?
ఎ) luck బి) nice సి) all డి) people

7. mec నకు సరైన కోడ్?
ఎ) all బి)good సి)people డి) luck

8. 10, 5.5, 6.5, 15, 64, ------
ఎ) 520 బి) 256 సి) 128 డి) 156

9. 600, 120, 30, 10, 5, ------
ఎ) 6 బి) 8 సి) 4 డి) 5

10. 68, 14, 85, 13, 93, 12, 89, ----
ఎ) 15 బి) 16 సి) 17 డి) 18

11. 5, 6, 11, 17, 28, 45, ------
ఎ) 73 బి) 75 సి) 78 డి) 81

(12 - 14) భిన్నమైన దానిని తెలపండి?

12. ఎ) LOP బి) KPO సి) TGW డి) IRM

13. ఎ) 347 బి) 819 సి) 628 డి) 529


14. ఎ) రాగి బి) తగరం సి) తుత్తినాగం డి) జింక్

15. FAME : GOCH :: KING : --------
ఎ) IPKM బి) IKMP సి) PMKI డి) ఏదీకాదు

16. గడియారంలో సమయం గం7.30నిలు అయింది. నిమిషాల ముల్లు ఈశాన్యాన్ని చూపిస్తోంది అనుకొంటే గంటల ముల్లు ఏ దిక్కును సూచిస్తుంది?
ఎ) పడమర బి) దక్షిణం సి) ఉత్తరం డి) తూర్పు

17. విజయ్ కాలేజీకి వెళ్లాలనుకొన్నాడు. అతను తన ఇంటి నుంచి బయలుదేరాడు. అతని ఇల్లు తూర్పున ఉంది. ఆ రోడ్డు కూడలికి వచ్చిన తరవాత ఎడమవైపున ఆడిటోరియం ఉంది. అతని ఇంటికి ఎదురు రోడ్డులో బ్యాంక్ ఉంది. అయితే కాలేజ్ ఏ దిశలో ఉంది?
ఎ) దక్షిణం బి) ఉత్తరం సి) పడమర డి) తూర్పు

18. ప్రశ్నార్థకం గుర్తుగల స్థానంలో వచ్చే సంఖ్యని తెలపండి?



ఎ) 260 బి) 220 సి) 280 డి) 240

19. ప్రశ్నార్థకం గుర్తుగల స్థానంలో వచ్చే సంఖ్యని తెలపండి?

L_8	N_4	M_{80}
M_4	L_3	N_{25}
N_6	M_8	?


ఎ) L_{100} బి) N_{80} సి) M_{60} డి) L_{120}



Panditi Meenakshi Pavan
Senior Faculty

Competitive Exams Special

20. ప్రశ్నార్థకం గుర్తుగల స్థానంలో వచ్చే సంఖ్య?



ఎ) 172 బి) 186 సి) 144 డి) 196

21. ఫొటోలో ఉన్న ఒక వ్యక్తిని చూపిస్తూ అజయ్ ఇలా చెబుతున్నాడు. 'అతను నా తల్లి తండ్రికి ఏకైక కుమారుని ఏకైక సోదరి భర్తకు కుమార్తె కొడుకు'. అయితే ఫొటోలోని వ్యక్తి అజయ్‌కు ఏమవుతాడు?
ఎ) మేనమామ బి) మేల్లుడు
సి) అల్లుడు డి) సోదరుడు

22. ఫొటోలో ఉన్న వ్యక్తిని చూపిస్తూ అవినాష్ ఇలా చెబుతున్నారు. 'అతను నా తండ్రి తల్లికి ఏకైక కుమారుడి సోదరి భర్త భార్యకు ఏకైక సోదరుడు.' అయితే ఫొటో లోని వ్యక్తికి అవినాష్ ఏమవుతాడు?
ఎ) అల్లుడు బి) సోదరుడు సి) తండ్రి డి) కుమారుడు

23. AA, BE, FI, OO, -------------
ఎ) EU బి) EV సి)FU డి) FV

24. AZ, CX, FT, JN, --------------
ఎ) DE బి) OF సి) FO డి)EP

25. TE, SF, QI, NN, ----------
ఎ) JU బి) KU సి) IV డి) TV

26. a - c - cbc - b - ca - cbab - a -
ఎ) babacac బి) baaabcc
సి) ababacc డి) ఏదీకాదు

27. aab - dab - cdabc - d - bc - d
ఎ) abcdc బి) bcdcd సి) cbcad డి) ఏదీకాదు

28. వికాస్ దక్షిణానికి 7మీ. నడిచిన తరవాత ఎడమ వైపునకు తిరిగి 9 మీటర్లు నడిచాడు. చివరకు మరల కుడివైపునకు తిరిగి 5మీ. నడిచాడు. అయితే ఇప్పుడు వికాస్ బయలుదేరిన స్థానం నుంచి ఎంత దూరంలో ఏ దిశలో ఉన్నాడు?
ఎ) 15 మీ నైరుతి బి) 15 మీ వాయవ్యం
సి) 15 మీ ఆగ్నేయం డి) 15 మీ ఈశాన్యం

29. ఒక వరసలో అనిల్ కుడివైపునుంచి 24వ స్థానంలోను, ఎడమవైపునుంచి 17వ స్థానంలోను ఉన్నాడు. అదే వరసలో సునీల్ ఎడమవైపు నుంచి 26వ స్థానంలో ఉంటే కుడి వైపు నుంచి సునీల్ స్థానమెంత?
ఎ) 15 బి) 18 సి) 16 డి) 19

30. ఒక వరసలో నిశాంత్ కుడివైపునుంచి 18వ స్థానంలోను, ఎడమవైపు నుంచి 13వ స్థానం లోను ఉన్నాడు. అదే వరసలో నిరంజన్ తన కుడివైపునకు 5 స్థానాలు జరిగాడు ప్రస్తుతం అతను ఎడమవైపు నుంచి 22వ స్థానంలో ఉన్నట్లయితే కుడివైపు నుంచి నిరంజన్ మొదటి స్థానం ఎంత?
ఎ) 16 బి) 14 సి) 18 డి) ఏదీకాదు

31. ఇంటర్వ్యూని నిర్వహించడానికి మేనేజింగ్ డైరెక్టర్ గం. 10 కంటే 15 నిలు ముందుగా వచ్చారు. ఈ మేనేజింగ్ డైరెక్టర్, ఛైర్మన్ కంటే 30 నిలు ముందుగా వచ్చారు. ఛైర్మన్ ఇంటర్వ్యూ సమయం కంటే 45నిలు ముందు వచ్చారు. అయితే ఆయన ఏ సమయంలో ఇంటర్వ్యూ నిర్వహించదలచారు?
ఎ) గం. 11.00ని. బి) గం. 11.02ని.
సి) గం. 11.15 ని. డి) గం. 11.30ని.

32. అజయ్‌కు అతని తల్లిదండుల పెళ్లి రోజు నవంబరు 11, 15ల మధ్య అని గుర్తు. అతని సోదరి ఆర్తికి నవంబరు 13, 17ల మధ్య అని గుర్తు. అయితే వారి తల్లి దండ్రుల పెళ్లి రోజు ఎప్పుడు?
ఎ) నవంబరు 15 బి) నవంబరు 13
సి) నవంబరు 14 డి) ఏదీకాదు

33. (36 X 1/4) of 4 ÷ 6 x 2 - 8+6ను సూక్ష్మీకరించండి?
ఎ) 36 బి) 10 సి) 42 డి) ఏదీకాదు

34. P అంటే ÷, Q అంటే x, R అంటే -, S అంటే + అయితే 36P4Q5R8S4 విలువ ఎంత?
ఎ) 41 బి) 39 సి) 45 డి) ఏదీకాదు

35. కింది వానిలో సరైన దానిని తెలపండి
ఎ) 18 ÷ 3 X 4 - 5 + 3 = 20
బి) 25 ÷ 5X 3 - 6 + 4 = 15
సి) 35 ÷ 7X 6 - 4 + 7 = 33 డి) ఏదీకాదు

36. SHIPCYS పదంలోని అక్షరాల స్థానాలను మార్చగా ఒక పార్యాంశం పేరు వస్తుంది. ఆ పేరులోని మొదటి అక్షరం ఏమిటి?
ఎ) H బి) P సి) I డి) ఏదీకాదు


37. కింది పదాలను నిఘంటువు ప్రకారం అమర్చిన తరవాత మధ్య ఏర్పడే పదాన్ని తెలపండి?
1. Mango 2. Music 3. Margin
4. Marble 5. Medium
ఎ) Music బి) Mango సి) Medium డి) Margin

38. ఈ రోజు నవంబరు 29 ఆదివారం. ఇది లీపు సంవత్సరమైతే మూడేళ్ల క్రితం నవంబరు 29 ఏ వారమవుతుంది?
ఎ) బుధవారం బి) గురువారం
సి) మంగళవారం డి) ఏదీకాదు

39. సెప్టెంబరు నెలలో ఏ తేదీకి ఏ వారం వస్తుందో అదే తేదీకి అదే వారం వచ్చే తదుపరి నెల ఏది?
ఎ) నవంబరు బి) డిసెంబరు
సి) జనవరి డి) ఏదీకాదు

40. గడియారంలో సమయం గం.2.30 నిలు అయితే గంటల ముల్లు, నిముషాల ముల్లు మధ్య కోణమెంత?
ఎ) 100^0 బి) 90^0 సి) 105^0 డి) ఏదీకాదు

(41-45)



పై రేఖాచిత్రంలో దీర్ఘచతురస్రం భారతీయులను, వృత్తం సైనికులను, త్రిభుజం పురుషులను సూచిస్తుంది. పై రేఖాచిత్రం ఆధారంగా కింది ప్రశ్నలకు సమాధానాలు తెలపండి

41. భారతీయులైన పురుషులను సూచించే అక్షరం?
ఎ) C బి) G సి) F డి) ఏదీకాదు

42. భారతీయ సైనికులను సూచించే అక్షరం?
ఎ) G బి) D సి) E డి) ఏదీకాదు

43. పురుషులైన భారతీయ సైనికులను సూచించే అక్షరం?
ఎ) C బి) F సి) D డి) ఏదీకాదు

44. భారతీయులను సూచించే అక్షరం?
ఎ) F బి) B సి) A డి) ఏదీకాదు

45. కేవలం సైనికులను సూచించే అక్షరం?
ఎ) B బి) D సి) E డి) ఏదీకాదు

46. అద్దంలో చూసినపుడు సమయం గం.4.20 నిలు. అయితే అసలు సమయం?
ఎ) గం.7.30ని బి) గం7.40ని
సి) గం.8.40ని డి) ఏదీకాదు

సమాధానాలు

1) ఎ	8) ఎ	15) ఎ	23) ఎ	31) ఎ	39) బి
2) బి	9) డి	16) డి	24) బి	32) సి	40) సి
3) ఎ	10) సి	17) బి	25) ఎ	33) బి	41) సి
4) సి	11) ఎ	18) బి	26) బి	34) ఎ	42) బి
5) ఎ	12) సి	19) ఎ	27) సి	35) సి	43) ఎ
6) బి	13) డి	20) సి	28) సి	36) బి	44) బి
7) సి	14) సి	21) బి	29) ఎ	37) డి	45) సి
		22) డి	30) బి	38) ఎ	46) బి

JOBS ఉద్యోగాలు

బిహెచ్ఇఎల్

భారత్ హెవీ ఎలక్ట్రికల్స్ లిమిటెడ్(బిహెచ్ఇఎల్)- టెక్నీషియన్ అప్రెంటిస్‌ల భర్తీకి ఇంటర్వ్యూ నిర్వహిస్తోంది.
మొత్తం ఖాళీలు: 310
అప్రెంటిస్‌షిప్ ట్రైనింగ్ వ్యవధి: ఏడాది
క్యాంపస్: బిహెచ్ఇఎల్, ఇడిఎన్, బెంగళూరు
విభాగాలు: ఎలక్ట్రానిక్స్ & కమ్యూనికేషన్స్/ ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్స్/ మెకానికల్/ కంప్యూటర్ సైన్స్/ సివిల్/ మెకట్రానిక్ ఇంజనీరింగ్
అర్హత: 2015 జనవరి 1 నాటికి సంబంధిత విభాగంలో డిప్లొమా పూర్తిచేసిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చు.
వయసు: ఆగస్టు 1 నాటికి 18 నుంచి 27 ఏళ్ల మధ్య ఉండాలి.
ఇంటర్వ్యూలు ప్రారంభమయ్యాయి.
ఇంటర్వ్యూలు పూర్తయ్యే తేదీ: ఆగస్టు 31
వేదిక: Bharath Heavy Electricals Limited, Electronics Division, Mysuru Road, Bengaluru - 560026
వెబ్‌సైట్: www. bheledn.com
www.bheldn.com

ఐఐటి మద్రాస్

మద్రాస్‌లోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఐఐటి)- జూనియర్ టెక్నీషియన్ కేడర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 32
పోస్టులు - ఖాళీలు: రిజిస్ట్రార్ 1, సిస్టమ్స్ ఇంజనీర్ 1, సెక్యూరిటీ ఆఫీసర్ 1, జూనియర్ ఇంజనీర్ 3, స్టాఫ్ నర్స్ 4, జూనియర్ టెక్నీషియన్ 12, జూనియర్ అసిస్టెంట్ 10
అర్హత: కనీసం 55 శాతం మార్కులతో ఎంఇ/ ఎంటెక్(కంప్యూటర్ సైన్స్) + ఎనిమిదేళ్ల అనుభవం ఉండాలి లేదా 60 శాతం మార్కులతో బిఇ/ బిటెక్/ ఎమ్మెస్సీ(కంప్యూటర్ సైన్స్) + పదేళ్ల అనుభవం ఉండాలి.
వయసు: 27 నుంచి 50 ఏళ్ల మధ్య ఉండాలి.
ఎంపిక: రిటెన్ టెస్ట్, పర్సనల్ ఇంటర్వ్యూ ద్వారా
దరఖాస్తు ఫీజు: రూ.100
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 8
దరఖాస్తు హార్డు కాపీ చేరేందుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 15
చిరునామా: The Assistant Registrar, Recruitment Section, Admin. Building(First Floor), IIT Madras, Chennai - 600036
వెబ్‌సైట్: www.recruit.iitm.ac.in

డిఆర్‌డిఒ

డిఫెన్స్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్ (డిఆర్‌డిఒ)- జూనియర్ రీసెర్చ్ ఫెలోల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
ఖాళీలు: 11
అర్హత: ఫస్ట్ క్లాస్ మార్కులతో పోస్ట్ గ్రాడ్యుయేషన్ డిగ్రీ ఇన్ సైకాలజీ ఉత్తీర్ణత + నెట్ అర్హత పొంది ఉండాలి.
వయసు: 28 ఏళ్లు మించరాదు
స్టయిపెండ్: మొదటి రెండేళ్లు నెలకు రూ.25,000 మూడో ఏడాది నెలకు రూ.28,000 ఇస్తారు. హెచ్ఆర్ఏ + మెడికల్ ఫెసిలిటీస్ తోపాటు కంటింజెన్సీ గ్రాంట్ కింద ఏడాదికి రూ.15000 ఇస్తారు.
ఎంపిక: రాత పరీక్ష, ఇంటర్వ్యూ ద్వారా
ఆసక్తిగల అభ్యర్థులు తమ దరఖాస్తుతోపాటు రూ.10ల ఇండియన్ పోస్టల్ ఆర్డర్‌ను జతచేసి కింది చిరునామాకు పంపుకోవాలి.
దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 7
చిరునామా: Director DIPR, Lucknow Road, Timarpur, Delhi - 110054

గోవధ నిషేధాన్ని తెలిపే ఆర్టికల్?

ఆదేశిక సూత్రాలు

1. ఆదేశిక సూత్రాలను రాజ్యాంగ నిర్మాతలు ఏ దేశం నుంచి స్వీకరించారు?
ఎ) ఐర్లాండ్ బి) అమెరికా సి) బ్రిటన్ డి) రష్యా

2. ఆదేశిక సూత్రాల ముఖ్య లక్ష్యం?
ఎ) సామ్యవాద వ్యవస్థను ఏర్పాటు చేయడం
బి) సంక్షేమ రాజ్యస్థాపన(లేదా) శ్రేయోరాజ్య స్థాపన
సి) పెట్టుబడిదారీ వ్యవస్థను రూపొందించడం
డి) కమ్యూనిస్ట్ వ్యవస్థను రూపొందించడం

3. ఆదేశిక సూత్రాలను ఐర్లాండ్ ఏ దేశం నుంచి స్వీకరించింది?
ఎ) రోమ్ బి) అమెరికా సి) స్పెయిన్ డి) రష్యా

4. ఆదేశిక సూత్రాలను రాజ్యాంగంలో ఎక్కడ పొందుపరిచారు?
ఎ) రెండో భాగం 5 నుంచి 11 ఆర్టికల్ వరకు
బి) మూడో భాగం 12 నుంచి 35 ఆర్టికల్ వరకు
సి) నాలుగో భాగం 36 నుంచి 51 ఆర్టికల్ వరకు
డి) 4(ఎ) భాగం, 51(ఎ) ఆర్టికల్

5. ప్రభుత్వ విధానాలను రూపొందించడం, వాటిని అమలులో వేటిని ప్రాథమికాలుగా భావిస్తారు?
ఎ) ప్రాథమిక హక్కులు బి) ప్రాథమిక విధులు
సి) ఆదేశిక సూత్రాలు డి) ఏదీకాదు

6. ఆదేశిక సూత్రాలకు చట్ట సంరక్షణ లేదు, వీటిని కోర్టుల ద్వారా అమలు పరచడానికి వీలు లేదు అని తెలిపే అధికరణం?
ఎ) 36వ బి) 37వ సి) 38వ డి) 39వ

7. మన రాజ్యాంగంలోని ఆదేశిక సూత్రాలు వేటి ప్రభావ ఫలితం?
ఎ) సామ్యవాద భావాలు బి) ప్రాథమిక హక్కులు
సి) ప్రాథమిక విధులు డి) పైవన్నీ

8. మన రాజ్యాంగ పీఠికలో 'సామ్యవాద' అనే పదాన్ని ఏ రాజ్యాంగ సవరణ చట్టం ద్వారా చేర్చారు?
ఎ) 1956, 7వ రాజ్యాంగ సవరణ
బి) 1976, 42వ రాజ్యాంగ సవరణ
సి) 1978, 44వ రాజ్యాంగ సవరణ
డి) 2002, 86వ రాజ్యాంగ సవరణ

9. సామ్యవాదాన్ని అమలుచేయడానికి రాజ్యాంగంలో పొందుపరిచిన అంశాలు?
ఎ) విధివిధానాలు బి) ప్రాథమిక విధులు
సి) ప్రాథమిక హక్కులు డి) ఆదేశిక సూత్రాలు

10. ఆదేశిక సూత్రాలను ఏ ప్రభుత్వమైనా విస్మరిస్తే వారు ఎన్నికల కాలంలో ప్రజల ముందు జవాబుదారిగా నిలవాల్సి ఉంటుందని వ్యాఖ్యానించింది?
ఎ) గాంధీ బి) నెహ్రూ సి) పటేల్
డి) డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్

11. ఆదేశిక సూత్రాలు రాజ్యాంగ ప్రవేశికలో ఉదహరించిన ఆశయాలను పోలి ఉంటాయని అన్నది?
ఎ) డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ బి) బి.ఎన్.రావు
సి) ఎన్.గోపాలస్వామి డి) గాంధీజీ

12. ఆదేశిక సూత్రాలు శాసన వ్యవస్థకు కరదీపం వంటిదని పేర్కొనది?
ఎ) డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ బి) ఎన్.గోపాలస్వామి
సి) ఎం.సి.సెతల్వాడ్ డి) ఎవరూ కాదు

13. ఆదేశిక సూత్రాలను వాస్తవమైన మానసిక ప్రవృత్తుల చెత్తకుండీ అని ఎవరు అన్నారు?
ఎ) ఎం.సి.సెతల్వాడ్ బి) కె.ఎం.మున్షీ
సి) ఎం.సి.చాగ్లా
డి) ఎన్.గోపాలస్వామి అయ్యంగార్

14. భారత ప్రభుత్వం నిర్దేశిక నియమావలను నిజాయతీగా అమలుచేస్తే భారతదేశం ఒక భూతల స్వర్గం అవుతుందని పేర్కొనది?
ఎ) గాంధీ బి) ఎం.సి.చాగ్లా
సి) అంబేద్కర్ డి) ఎం.సి.సెతల్వాడ్

15. బలహీనవర్గాల విద్య, ఆర్థిక స్థితిగతులు మెరుగుదల కోసం ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టాలని తెలిపే నిబంధన?
ఎ) 44వ బి) 45వ సి) 46వ డి) 47వ

16. ఆదేశిక సూత్రాల్లో ఏ అధికరణం గ్రామపంచా యతీల ఏర్పాటును సూచిస్తుంది?
ఎ) 40 బి) 41 సి) 42 డి) 43

17. స్త్రీ, పురుషులకు సమాన పనికి సమాన వేతనం కల్పించాలి అని ఏ అధికరణం తెలుపుతుంది?
ఎ) 38 బి) 39 సి) 39(డి) డి) 39(ఇ)

18. రాజ్యాంగంలోని ఆదేశిక సూత్రాలు ఏ రాష్ట్రానికి వర్తించవు?
ఎ)జమ్మూకశ్మీర్ బి) అరుణాచల్‌ప్రదేశ్
సి) సిక్కిం డి) అస్సాం

19. గోవధను నిషేధించిన రాష్ట్రాలు?
ఎ) ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్
బి) ఆంధ్రప్రదేశ్, కర్ణాటక
సి) తమిళనాడు, జమ్మూకశ్మీర్
డి) మహారాష్ట్ర, తెలంగాణ

20. గోవధ నిషేధాన్ని తెలిపే ఆర్టికల్?
ఎ) 46వ బి) 47వ సి) 48వ డి) 49వ

జనరల్ స్టడీస్ - ఇండియన్ పాలిటీ

21. మత్తుమందులు, మత్తు పానీయాలను నిషేధించి ప్రజారోగ్యాన్ని సంరక్షించాలి అని తెలిపే అధికరణం?
ఎ) 39వ బి) 47వ సి) 48వ డి) 50వ

22. సంపూర్ణ మద్యపాన నిషేధం అమల్లో ఉన్న రాష్ట్రం?
ఎ) ఆంధ్రప్రదేశ్ బి) కర్ణాటక
సి) తెలంగాణ డి) గుజరాత్

23. ఒకే శిక్షాస్మృతి అమల్లో ఉన్న రాష్ట్రం?
ఎ) ఆంధ్రప్రదేశ్ బి) కేరళ సి) గోవా డి) తెలంగాణ

24. కార్మికులకు కనీస వేతనం, కనీస పనిగంటలు కల్పించాలని తెలిపే అధికరణం?
ఎ) 41వ బి) 42వ సి) 43వ డి) 44వ

25. మహిళలకు ప్రసూతి సౌకర్యం కల్పించాలని తెలిపే అధికరణం?
ఎ) 42వ బి) 43వ సి) 44వ డి) 45వ

26. దేశంలోని పౌరులందరికీ ఒకే శిక్షాస్మృతిని అమలు చేయాలని తెలిపే అధికరణం?
ఎ) 40వ బి) 44వ సి) 50వ డి) ఏదీకాదు

27. ఆరేళ్లలోపు బాలబాలికలకు అందించే బాలబడి విద్యను ఏ రాజ్యాంగ సవరణ ద్వారా 45వ అధికరణంలో చేర్చారు?
ఎ) 1976, 42వ రాజ్యాంగ సవరణ
బి) 1978, 44వ రాజ్యాంగ సవరణ
సి) 1956, 7వ రాజ్యాంగ సవరణ
డి) 2002, 86వ రాజ్యాంగ సవరణ

28. చారిత్రక కట్టడాలను, ప్రదేశాలను సంరక్షించాలని, జాతీయ వస్తువులను పరిరక్షించాలని ఏ అధికరణం తెలుపుతుంది?
ఎ) 48వ బి) 49వ సి) 50వ డి) 51వ

29. ఏ రాజ్యాంగ సవరణ చట్టం ద్వారా ఆదేశిక సూత్రాల్లో అదనపు సూత్రాలను చేర్చారు?
ఎ) 1976, 42వ రాజ్యాంగ సవరణ
బి) 1978, 44వ రాజ్యాంగ సవరణ
సి) 2001, 85వ రాజ్యాంగ సవరణ
డి) 2002, 86వ రాజ్యాంగ సవరణ

30. యువతీయువకులు, బాలబాలికలు దురలవాట్లకు లోనుకాకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక శ్రద్ధ వహించాలి అని తెలిపే నిబంధన?
ఎ) 39(ఎ) బి) 39(ఇ) సి) 39(ఎఫ్) డి) 39వ

31. రాజ్యాంగంలో ఏ అధికరణం నిరుద్యోగ భృతిని కల్పించాలని తెలుపుతుంది?
ఎ) 40వ బి) 41వ సి) 42వ డి) 43వ

32. వృద్ధాప్య పెన్షన్ ఏ అధికరణం ప్రకారం కల్పించాలి?
ఎ) 40వ బి) 41వ సి) 42వ డి) 43వ

33. ఆంధ్రప్రదేశ్‌లో వృద్ధాప్య పెన్షన్‌ను కల్పించిన మొదటి ముఖ్యమంత్రి?
ఎ) కోట్ల విజయభాస్కరరెడ్డి బి) నీలం సంజీవరెడ్డి
సి) వై.ఎస్.రాజశేఖరరెడ్డి డి) ఎన్.టి.రామారావు



కొమ్ము సుందర్‌రాజు
పాలిటీ ఫ్యాకల్టీ

34. ఆదేశిక సూత్రాలకు సంబంధించి ఆర్టికల్ 41లో లేనిది?
ఎ) ఆశ్రయ హక్కు బి) పని హక్కు
సి) విద్య హక్కు
డి) ప్రభుత్వ సహాయ హక్కు

35. ప్రపంచ శాంతికి కృషి చేయడం, అంతర్జాతీయ శాంతిభద్రతలను పెంపొందించుకోవాలని తెలిపే అధికరణం?
ఎ) 50వ బి) 51వ సి) 51(ఎ) డి) ఏదీకాదు

36. పేదలకు ఉచిత న్యాయసహాయం గురించి తెలిపే అధికరణం?
ఎ) 38వ బి) 39వ సి) 39(ఎ) డి) 43(ఎ)

37. యుపిఎ ప్రభుత్వం ఏ అధికరణం ప్రకారం 100 రోజుల ఉపాధి హామీ పథకాన్ని కల్పించింది?
ఎ) 41వ బి) 42వ సి) 43వ డి) 44వ

38. వెట్టిచాకిరి నిరోధక చట్టాన్ని ఎప్పుడు రూపొందించారు?
ఎ) 1973 బి) 1974 సి) 1975 డి) 1976

39. నిరుద్యోగ భృతిని అందిస్తున్న రాష్ట్రాలు?
ఎ) పశ్చిమ బెంగాల్, ఉత్తరప్రదేశ్
బి) ఆంధ్రప్రదేశ్, తెలంగాణ
సి) కర్ణాటక, తమిళనాడు డి) మహారాష్ట్ర, బీహార్

40. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో వికలాంగులకు ఎంత పెన్షన్ ఇస్తున్నారు?
ఎ) రూ.500 బి) రూ.1000
సి) రూ.1200 డి) రూ.1500

41. వికలాంగులకు భృతిని కల్పిస్తున్న రాష్ట్రాలు?
ఎ) ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు, సిక్కిం
బి) మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, హర్యాన
సి) గోవా, కేరళ, నాగాలాండ్ డి) పైవన్నీ

42. నిర్దేశిక నియమావలు రాజ్యాంగానికి ప్రాణవాయువు వంటిది అని అన్న దార్శనికుడు, న్యాయకోవిదుడు ఎవరు?
ఎ) ఎల్.ఎం.సింఘ్వీ బి) కె.టి.షా
సి) ఎం.సి.సెతల్వాడ్ డి) ఎవరూ కాదు

43. ఏ రాజ్యాంగ సవరణ ద్వారా ఆదేశిక సూత్రాలకు ప్రాథమిక హక్కుల కంటే ఎక్కువ ప్రాధాన్యం ఇచ్చారు?
ఎ) 1956, 7వ రాజ్యాంగ సవరణ
బి) 1976, 42వ రాజ్యాంగ సవరణ
సి) 1978, 44వ రాజ్యాంగ సవరణ
డి) 2002, 86వ రాజ్యాంగ సవరణ

44. యాజమాన్యంలో కార్మికులకు భాగస్వామ్యం కల్పించాలని తెలిపే అధికరణం?
ఎ) 39వ బి) 39(ఎ) సి) 43(ఎ) డి) 48(ఎ)

45. ఆదేశిక సూత్రాలను మూడు రకాలుగా వర్గీకరించిన పరిపాలన శాస్త్రవేత్త?
ఎ) ఎం.పి.శర్మ బి) జి.ఎన్.జోషి
సి) ఎ, బి డి) ఎవరూ కాదు

46. అడవులు, అటవీ జంతువుల సంరక్షణకు ప్రభుత్వం తగు చర్యలు చేపట్టాలని తెలిపే అధికరణం?
ఎ) 39(ఎ) బి) 43(ఎ) సి) 48(ఎ) డి) 50

47. వ్యవసాయం, పశుగణాభివృద్ధిని శాస్త్రీయ పద్ధతుల్లో అభివృద్ధి చేయాలని తెలిపే అధికరణం?
ఎ) 48వ బి) 48(ఎ)వ సి) 49వ డి) 50వ

48. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పౌరులకు పౌష్టికాహారం అందించాలని ఏ అధికరణం తెలుపుతుంది?
ఎ) 46వ బి) 47వ సి) 48వ డి) 49వ

సమాధానాలు

1) ఎ	8) బి	15) సి	22) డి	31) బి	40) డి
2) బి	9) డి	16) ఎ	23) సి	32) బి	41) ఎ
3) సి	10) డి	17) సి	24) సి	33) డి	42) ఎ
4) సి	11) ఎ	18) ఎ	25) ఎ	34) ఎ	43) బి
5) సి	12) సి	19) ఎ	26) బి	35) బి	44) సి
6) బి	13) డి	20) సి	27) డి	36) సి	45) సి
7) ఎ	14) బి	21) బి	28) బి	37) ఎ	46) సి
			29) ఎ	38) సి	47) ఎ
			30) సి	39) ఎ	48) బి

అడ్మిషన్స్

బిఐఆర్ఇడి

హైదరాబాద్ రాజేంద్ర నగర్‌లోని బ్యాంకర్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ రూరల్ అండ్ ఎంట్రప్రెన్యూర్‌షిప్ డెవలప్‌మెంట్ (బిఐఆర్ఇడి)- గ్రామీణ యువకుల కోసం ఉచిత స్వయం ఉపాధి శిక్షణ కార్యక్రమాలను నిర్వహిస్తోంది.
శిక్షణాంశాలు: మొబైల్ సర్వీసింగ్/ యంయస్ ఆఫీస్/ అడ్వాన్స్‌డ్ కంప్యూటర్ నెట్‌వర్కింగ్ / ఎలక్ట్రీషియన్ & వ్యవసాయ పంపుసెట్ రిపెయిర్
అర్హత: శిక్షణాంశాన్ని అనుసరించి పదోతరగతి/ ఇంటర్ ఉత్తీర్ణులై ఉండాలి.
వయసు: 19 నుంచి 30ఏళ్ల మధ్య ఉండాలి. ఎంపికైన అభ్యర్థులకు ఉచిత భోజన, వసతి సౌకర్యాలు కల్పిస్తారు.
శిక్షణ కార్యక్రమాల తేదీలు: సెప్టెంబరు 13 నుంచి నవంబరు 7 వరకు
ప్రస్తుతం చదువు కొనసాగిస్తున్నవారు, బిఇడి/ ఇంజనీరింగ్/ ఎంబిఎ/ ఎంసిఎ పూర్తిచేసినవారు, ఆరోగ్య సమస్యలు ఉన్నవారు దరఖాస్తుకు అనర్హులు.
వెబ్‌సైట్: www.bired.org

ఉద్యోగాలు

ఐటిబిపిఎఫ్

ఇండో టిబెటన్ బోర్డర్ పోలీస్ ఫోర్స్(ఐటిబిపిఎఫ్)- సబ్ ఇన్‌స్పెక్టర్ (ఓవర్‌సీర్) పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
ఖాళీలు: 21(పురుషులకు 18, మహిళలకు 3 పోస్టులు కేటాయించారు)
వయసు: సెప్టెంబరు 22 నాటికి 20 నుంచి 25 ఏళ్ల మధ్య ఉండాలి
అర్హత: మెట్రిక్యులేషన్ + డిప్లొమా(సివిల్) ఉత్తీర్ణులై ఉండాలి.
ఎంపిక: రిక్రూట్‌మెంట్ టెస్ట్, మెడికల్ ఎగ్జామ్ ద్వారా
ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం: ఆగస్టు 23 నుంచి
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 22
వెబ్‌సైట్: www.recruitment.itbpolice.nic.in

పారదీప్ పోర్ట్ ట్రస్ట్

పారదీప్ పోర్ట్ ట్రస్ట్ - కాంట్రాక్ట్ ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది
ఖాళీలు: 8
పోస్టులు: చీఫ్ మేనేజర్ 4, సీనియర్ మేనేజర్ 2, మేనేజర్ 2
విభాగాలు: ఇన్వర్మేషన్/ కమ్యూనికేషన్ & ట్రేడ్ ఫెసిలిటేట్/ఎన్విరాన్‌మెంట్ & సేఫ్టీ/ బిజినెస్ డెవలప్‌మెంట్ & ట్రేడ్ ప్రమోషన్/ కార్పొరేట్ రిలేషన్ & కమ్యూనికేషన్స్
దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 19
చిరునామా: Secretary, Paradip port Trust, Administrative Building, Paradip - 754142, Jagatsinghpur Dt, Odisha
వెబ్‌సైట్: www.paradipport.gov.in

నీతి ఆయోగ్

నేషనల్ ఇన్‌స్టిట్యూషన్ ఫర్ ట్రాన్స్‌ఫార్మింగ్ ఇండియా ఆయోగ్ (నీతి ఆయోగ్)- కింది పోస్టుల భర్తీకోసం దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 173
పోస్టులు - ఖాళీలు: అడ్వైజర్/ సీనియర్ అడ్వైజర్ 7, జాయింట్ అడ్వైజర్(ఫ్లెక్సీ పూల్) 19, డిప్యూటీ అడ్వైజర్(ఫ్లెక్సీ పూల్) 19, సీనియర్ రీసెర్చ్ ఆఫీసర్ 28, రీసెర్చ్ ఆఫీసర్(ఫ్లెక్సీ పూల్) 28, ఎకనామిక్ ఆఫీసర్ (ఫ్లెక్సీ పూల్)28, ఎకనామిక్ ఆఫీసర్ 44
అర్హత: పోస్టును అనుసరించి పీజీ/ ఎంబిబిఎస్
వయసు: 26 నుంచి 50 ఏళ్ల మధ్య ఉండాలి
ఎంపిక: రాత పరీక్ష, ఇంటర్వ్యూ ద్వారా
దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 25, 2017
వెబ్‌సైట్: www.niti.gov.in

ఇక నగర పంచాయతీగా బాన్సువాడ

- బాన్సువాడ పట్టణాభివృద్ధికి గ్రహణం వీడినట్లే..
- పట్టణ సుందరీకరణే లక్ష్యంగా మంత్రి పోచారం ప్రత్యేక దృష్టి
- నగరపంచాయతీగా ఏర్పాటైతే రూ.25కోట్ల నిధుల రాక
- హర్షం వ్యక్తం చేస్తున్న పట్టణ ప్రజలు

బాన్సువాడ : ఉమ్మడి జిల్లాలోనే బాన్సువాడ గ్రామపంచాయతీకి మేజర్ పంచాయతీగా పేరుప్రఖ్యాతులు ఉన్నాయి. 1958సం. లోనే బాన్సువాడ గ్రామపంచాయతీ నగర పంచాయతీగా ఉండేది. గతంలో కొంత మంది పాలకుల నిర్లక్ష్యంతో నగర పంచాయతీ కాస్త బాన్సువాడ గ్రామపంచాయతీగా మారింది. గతంలో పాలకులు నగర పంచాయతీగా కొనసాగిస్తే ప్రస్తుతం బాన్సువాడ పట్టణం కార్పోరేషన్ స్థాయిలో ఉండేది. అయితే బాన్సువాడ పట్టణంలో రోజురోజుకు పెరుగుతున్న జనాభాను దృష్టిలో పెట్టుకొని పట్టణాభివృద్ధి కోసం రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డి కోట్లాది రూపాయలు వెచ్చించి పట్టణ సుందరీకరణ కోసం నిధులు మంజూరు చేశారు. అయితే పాలకవర్గంలోని కొంతమంది సభ్యులు సర్పంచ్ నిధులను ప్రక్కా ప్రణాళికతో పట్టణ సుందరీకరణ కోసం ఖర్చు చేయాల్సి ఉన్నప్పటికీ తమ ఇష్టారీతిన ఖర్చు చేసి పట్టణ అభివృద్ధికి అడ్డుపడినట్లైయింది. అంతేకాకుండా పట్టణ పాలకవర్గంపై సర్పంచుపై పట్టణ అభివృద్దిని మరింత వేగవంతం చేయాలని ప్రస్తుత బాన్సువాడ ఆర్డీవో రాజేశ్వర్‌కు అదనపు బాధ్యతలు అప్పగించారు. అయినప్పటికి బాన్సువాడ పట్టణం అభివృద్దిలో, ప్రజలసమస్యల పరిష్కారంలో ఎలాంటి మార్పు కనిపించలేదు. చివరికి మంత్రి పోచారం పట్టణాన్ని ఉమ్మడి జిల్లాలో సుందరీకరణ చేసి పట్టణ ప్రజల సమస్యలను సత్వరమే పరిష్కరించే విదంగా ఒక ఆలోచనతో ముందుకు వెళ్లాడు. పట్టణంలో రోజురోజుకు పెరుగుతున్న జనాభాదృష్ట్యా పట్టణ సుందరీకరణలో అలసత్వం, నిర్లక్ష్యాన్ని గమనించిన మంత్రి పోచారం ప్రజలు, అఖిలపక్ష పార్టీల నాయకుల అభిప్రాయాలను సేకరించడం జరిగింది. బాన్సువాడ పట్టణాన్ని నగర పంచాయతీ లేదా మున్సిపాలిటీని ఏర్పాటు చేయాలని ప్రజలు సహకరిస్తే తప్పనిసరిగా నగరపంచాయతీ చేస్తామని పేర్కొన్నారు. దీంతో పట్టణ ప్రజలతో పాటు అఖిల పక్ష పార్టీ నాయకులందరు సుముఖంగానే నగరపంచాయతీ కానీ, మున్సిపాలీటి కానీ ఏర్పాటుకు సుముఖంగా ఉన్నామని మంత్రి పోచారం దృష్టికి తీసుకెళ్లారు. దీంతో మంత్రి పోచారం నగరపంచాయతీ ఏర్పాటుకు జనాభాప్రతిపాదికనతో పాటు వార్డు సభ్యుల ఏకగ్రీవ తీర్మానం, గ్రామపంచాయతీకి వచ్చే ఆదాయం కూడా ఎంతో అవసరం. అంతేకాకుండా పట్టణ జనాభా 20 వేలకు పైగా ఉండాలి. అయితే బాన్సువాడ పట్టణంలో 28,394 మంది జనాభా ఉంది. జనాభాతోపాటు గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు 20 మంది ఏకగ్రీవంగా నగరపంచాయతీ ఏర్పాటు కోసం తీర్మానాలు చేపట్టడం జరిగింది. అంతేకాకుండా బాన్సువాడ పట్టణ సంవాత్సరీక ఆదాయం కోటి రూపాయలు ఉంది. బాన్సువాడ పట్టణంలో నెలకోన్న సమస్యలు, పారిశుద్యం, తాగునీరు, వీది దీపాల ఏర్పాటు వంటి సమస్యలను పరిష్కరించడంలో గ్రామపంచాయతీ పాలకవర్గం పూర్తిగా విఫలమైంది. దీనిని దృష్టిలో ఉంచుకోని మంత్రి పోచారం నగరపంచాయతీ దిశగా అడుగులు వేశారు. నగర పంచాయతీగా బాన్సువాడ పట్టణాన్ని ఏర్పాటు కోసం ఉన్నతాధికారులకు ప్రతిపాదనలు సహితం పంపిచడం జరిగింది. మూడు నెలల్లోగా బాన్సువాడ గ్రామపంచాయతీని నగరపంచాయతీగా ప్రభుత్వం తీర్చిదిద్దనుంది. ప్రభుత్వం ఒక వేళ తల్చుకుంటే నగరపంచాయతీని కూడా మున్సిపాలిటీని ఏర్పాటు చేసే అవకాశం ఉంది. ప్రస్తుతం కోనసాగుతున్న గ్రామపంచాయతీ పాలకవర్గం మరో మూడు నెలల్లో నూతన నగరపంచాయతీలో కౌన్సిలర్ స్థాయిలో వార్డుసభ్యులు, ఈవో స్థాయిలో కమీషనర్, సర్పంచ్ మున్సిపల్ చైర్మెన్ వంటి పోస్టులు పోందనున్నారు. ఇలాంటి గొప్ప అవకావం రావడం వార్డు సభ్యుల్లో ఎంతో సంతోషాలు వ్యక్తం అవుతున్నాయి. మంత్రిపోచారం బాన్సువాడ పట్టణ సుందరీకరణ కోసం నగర పంచాయతీ స్థానంలో మున్సిపల్ కౌన్సిల్ ను ఏర్పాటు చేసేందుకు ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు తెలుస్తుంది. ఒకవేళ బాన్సువాడ గ్రామపంచాయతీ నగరపంచాయతీ కానీ, మున్సిపాలిటీ కానీ ఏర్పాటైతే 25కోట్ల రూ.ల నిదులు ప్రభుత్వం తక్షణమే మంజూరు చేస్తుంది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డి తన నియోజకవర్గ కేంద్రాన్ని రూపురేఖలు మారుస్తు పట్టణ అభివృద్ధి కోసం గ్రామపంచాయతీని నగర పంచాయతీగా మార్చేందుకు కృషి చేస్తున్న మంత్రి పోచారంకు అటు పట్టణ ప్రజలు, ఇటు పాలకవర్గ సభ్యులు, ప్రతి పక్ష పార్టీల నాయకులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నారు. పట్టణంలోని ప్రజలంత నగరపంచాయతీ ఏర్పాటు కోసం ఎదురు చూడడం జరుగుతుంది. బాన్సువాడను నగర పంచాయతీగా మారనున్న సందర్భంగా ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

సేంద్రియ కూరగాయల సాగుతోనే ఆరోగ్యం

రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి పోచారం

కామారెడ్డి : సేంద్రియ పద్ధతులతో కూరగాయలు సాగు చేస్తూ ఆరోగ్య సమస్యలు ఉండవని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మంగళవారం కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ఇంటిగ్రేటేడ్ బాలికల వసతి గృహం, గిరిజన బాలికల వసతి గృహాల ఆవరణలో న్యూట్రిషన్ గార్డెన్‌లో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఇంటిగ్రేటేడ్ వసతి గృహంలో విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. మనిషికి కావాల్సిన మూడు నిత్యవసర వస్తువులు స్వచ్ఛమైన గాలి, మంచి నీరు, సేంద్రీయ ఎరువులతో సాగు చేసిన పౌష్ఠికాహారం ముఖ్యమని అన్నారు. విద్యార్థి దశ నుంచే అందించాల్సిన అవసరం ఉందన్నారు. భిక్కనూరు మండలం జంగంపల్లి కేజీబీవీ, కామారెడ్డిలో న్యూట్రిషన్ గార్డెన్ మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థినిలకు ఆరోగ్యం ప్రాథమిక సూత్రాల పై అవగాహన ఉండాలన్నారు. గౌరవనీయ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు ప్రవేశ పెట్టిన హరితహారం వలన స్వచ్ఛమైన గాలి లబిస్తుందన్నా రు. హాస్టళ్లలో పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని పిల్లల ఆరోగ్యంపట్ల జాగ్రత్త వహించాలన్నారు.



బాలికల వసతి గృహం అధికారులకు పండ్ల మొక్కలను పంపిణీ చేస్తున్న మంత్రి పోచారం

ఆరోగ్యవంతమైన తెలంగాణ కావాలి..

భిక్కనూరు : ఆరోగ్యవంతమైన తెలంగాణ తయారు కావాలని, అందుకు ముందుగా గురుకుల పాఠశాలలు, కస్తూర్బా పాఠశాలల్లో రసాయనిక ఎరువులు వాడిన ఆహారం, పండ్లుకు మంగళం పాడాలని వ్యవసాయ శాఖ మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని జంగంపల్లి కస్తూర్బా పాఠశాలలో ప్రభుత్వవిప్ గంప గోవర్దన్, కలెక్టర్ సత్యనారాయణతో కలిసి 12గుంటల్లో కూరగాయల సాగు కార్యక్రమాన్ని మంత్రి ప్రారంభించారు. ఈ సంద ర్భంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో మంత్రి మాట్లాడుతూ స్వచ్ఛమైన నీరు, స్వచ్ఛమైన గాలి, స్వచ్ఛమైన ఆహారం తీసుకుంటేనే ఆరోగ్యం బాగుంటుందని, ఆరోగ్యం బాగుంటే ఆసుపత్రులకు వెళ్లే పనుండదని అన్నారు. జిల్లాలోని అన్ని గురుకుల, కస్తూర్బా పాఠశాలల్లో సేంద్రీయ ఎరువులతో కూరగాయల సాగును చేపట్టాలని సూచించారు.

నిలకడగా కేఎన్‌పీ నీటి మట్టం



జుక్కల్ : మండలంలోని కౌలస్‌నాలాప్రాజెక్టు (కెఎన్‌పి) నీటి మట్టం నిలకడగా ఉన్నట్లు ప్రాజెక్టు జే.ఈ రాజ్‌కమల్ తెలిపారు. పూర్తి స్థాయి నీటిమట్టం 458మీటర్లు కాగా ప్రస్తుత నీటిమట్టం 455మీటర్లు ఉన్నట్లు పేర్కొన్నారు. గత రెండు రోజుల క్రితం కురిసిన వర్షానికి ఇన్‌ఫ్లో కొద్ది మాత్రమే వచ్చి చేరిందని, ప్రస్తుతం 0.627టీఎంసీల నీరు ఉందన్నారు. భారీ వర్షం కురిసి ఎగువ భాగన ఉన్న ఎడూర్ ప్రాజెక్టు నిండి పోర్లితే తమకు పుష్కలంగా నీరు వచ్చి చేరుతుందని అన్నారు. 457మీటర్లకు నీరు చేరుకుంటే గేట్లు ఎత్తేఅధికారాలు ఉంటాయన్నారు.